యుగోస్లావియాలోని వియత్నాం రాయబారి ఎన్‌గుయెన్ టాన్‌హా నిన్న ఇక్కడ ఈ వివరం ప్రకటించారు.

"సాంస్కృతిక విలువలను పెంచే విద్య అవసరం"

రాష్ట్ర గవర్నర్ ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17— మన సాంస్కృతిక విలువలు పెంపొందించే విధంగా మన విద్య విధానం వుండాలని మానవజాతి సంక్షేమానికి దోహదంచేసే విధంగా సైన్స్ విద్య వుండాలని రాష్ట్ర గవర్నర్ ప్రొఫెసర్ భండారి నేడు సూచించారు

నూతన విద్యాసమితి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న న్యూ సైన్స్ కాలేజి 28వ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన అన్నారు.

మన విద్యావిధానం ఉపాధి కల్పనకు అనుగుణంగా వుండాలా లేక లేదా అన్న అంశంపై దేశంలో చర్చలు జరుగుతున్నాయని కేర్కొంటూ సాంస్కృతిక విలువలను పెంపొందించే విధంగా వుండాలని గవర్నర్ అన్నారు

మన రాష్ట్రంలో శ్రీ వెంగళరావు నాయకత్వంలో ఆర్థికాభివృద్ధి త్వరిత గతిలో జరుగుతున్నదని అందుకు అనుగుణంగా పారిశ్రామిక విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని గవర్నర్ సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌కు సుదీర్ఘమైన సముద్ర తీరం వున్నదని, అందువల్ల మత్స్య పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ గత 20 సంవత్సరాలుగా జంటనగరాలలో విద్యా విషయకంగా న్యూసైన్స్ కాలేజి గణనీయమైన కృషి చేసిందని అభివర్ణించారు.

ఇటీవల పరీక్ష పరిణామాలపట్ల ముఖ్యమంత్రి అసంతృప్తిని వ్యక్తంచేశారు.

తక్కువ పరిణామాలు వచ్చిన కాలేజీలకు గ్రాంట్స్ నిలిపివేయడం అధ్యాపకులను తొలగించడం జరగదని హామీ ఇచ్చారు. ఇకనుంచి మంచి పరిణామాలు సాధించగల రన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

కళాశాలలో ఎలక్ట్రానిక్స్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు నిర్వహణకు ప్రతిపాదన రెండున్నర లక్షల రూపాయలు తాత్కాలికంగా గ్రాంటు ఇస్తున్నదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

కాలేజి ఉపాధ్యక్షుడు శ్రీ పి జగన్మోహనరెడ్డి ప్రసంగిస్తూ విశ్వవిద్యాలయ ప్రాంతంలో మంచి పరిణామాలు సాధించడానికి ఇప్పటినుంచి ఇతోధికమైన కృషి సాగించాలని సూచించారు

తొలుత హార్డ్ మెంటు సభ్యులు, నూతన విద్యాసమితి అధ్యక్షులు డాక్టర్ మెల్కోట్టే, ప్రిన్సిపాల్ డాక్టర్ సుదర్శన్ గత 20 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని వివరించారు

కళాశాల ఉపాధ్యక్షుడు డాక్టర్ విజయకుమార్ తొలుత స్వాగతం చెప్పారు.

శ్రీ ఇ. వి. కణన వందన సమర్పణ చేశారు.

కోహూరు తాలూకాలో ఆర్థిక కార్యక్రమం ప్రచారం

గూడూరు జులై 18— నెల్లూరు జిల్లా కోహూరు తాలూకాలోని కోహూరు, పడుగుపాడు డుప్పూరు, ఇసకపల్లి, ముదివర్తి, విడవలూరు దగదర్తి దామవరం, కమ్మపాలెం ఉత్తరాజువాలెం గ్రామాలలో "ప్రభుత్వ విధానాలు, ప్రత్యేకంగా 20 అంశాల ఆర్థిక కార్యక్రమం" గురించి శ్రీ కె ప్రకాశం బృందంవారు బుర్రకథ ప్రదర్శన నిర్వహించారు. సమాచార పౌరసంబంధాల శాఖ ఈ బృందాన్ని ఎంపిక చేసి ప్రదర్శన నివ్వడానికి గ్రామాలను కేటాయించింది.

కోహూరులో జరిగిన మొదటి ప్రదర్శనకు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కె వెంకటరామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమానికి తహసీల్దార్ శ్రీ పి. హెచ్. రుక్మిణయ్య బి.డి.ఓ శ్రీ జి రామప్రసాద్ రెడ్డి కూడా హాజరయ్యారు.

ఈప్రదర్శనలకు ఇలహీన వర్గాలవారు సుంచి ఆదరణ లభించిందని టి.కె.ఆర్. ఓ శ్రీ టి వి శేషయ్య అన్నారు ఉత్తరాజువాలెంలో జరిగిన ప్రదర్శనలకు గిరిజన పట్టలో ప్రసంగిస్తూ. ప్రజలకు ప్రదర్శనల ముఖ్యోద్దేశాలను ఆయన వివరించారు

ప్రతి పేర్కొన్న గ్రామాలలో ప్రదర్శనలు విజయవంతంగా జరగడానికి తమ సహకారం సహకారాలు అందించిన గ్రామవాసులకు గ్రామ సర్పంచులకు, గ్రామాభివృద్ధి శాఖాధికారులకు శ్రీ వేదయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

కొత్తగూడెం స్టేట్ బ్యాంకు ప్రాంత ఉద్యోగుల సంఘం

కొత్తగూడెం జులై 18— స్టేట్ బ్యాంకు (హైదరాబాదు సర్కిల్) కొత్తగూడెం ప్రాంత ఉద్యోగుల సంఘం మాసిక కార్యవర్గానికి ఈ కింది వారు ఎన్నికయ్యారు

సర్వశ్రీ పి. ఉ. ప్రకాశ్ (గౌరవ అధ్యక్షులు,) కె సత్యనారాయణ (అధ్యక్షులు కార్యదర్శి), పి ఎస్. శర్మ (కోశాధికారి), జి. నారాయణరావు (సభ్యులు).

అలీన విధానానికి వియత్నాం మద్దతు

బెల్గ్రేడ్ జులై 17—నూతన ఆర్థిక వ్యవస్థ వాదానికి సామ్రాజ్య వాదానికి, ఆర్థిక ఆధిపత్యానికి వ్యతిరేకంగా అలీన దేశాలు సాగిస్తున్న పోరాటానికి వియత్నాం తమ మద్దతు కొనసాగిస్తుంది.

యుగోస్లావియాలోని వియత్నాం రాయబారి ఎన్‌గుయెన్ టాన్‌హా నిన్న ఇక్కడ ఈ వివరం ప్రకటించారు.

ఆర్.టి.సి. ఉద్యోగుల పేస్కేల్స్ రివిజన్

వెంటనే పూర్తిచేయాలని విజ్ఞప్తి

విజయవాడ, జులై 17— పేస్కేల్స్ రివిజన్‌కు వెంటనే పూర్తిచేయవలసిందిగా రోడ్డు రవాణా సంస్థ యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని మినిస్టీరియల్ సిబ్బంది సంఘం, జాతీయ మజ్దూర్ సంఘం సమన్వయ మండలి సభ్యుడు శ్రీ ఎం నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. 8.33 శాతం ఎక్స్‌గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

భారతీయ శాస్త్రజ్ఞులకు రష్యన్ భాషలో శిక్షణ

న్యూఢిల్లీ, జులై 17— అంతరిక్ష పరిశోధన కార్యక్రమంలో సోవియట్ శాస్త్రజ్ఞులతో కలిసి పనిచేసే భారతీయ శాస్త్రవేత్తలకోసం జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ రష్యన్ భాషలో శిక్షణకు కోర్సు ప్రారంభిస్తుంది.

శిక్షణ తరగతులు ప్రారంభించ వలసిందని బెంగుళూరు లోని భారతీయ రోదసి పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు విజ్ఞప్తి చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలియజేశారు.

నరసింగరావు ప్రభృతుల మృతికి అసెంబ్లీ సంతాపం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17— ఇటీవల మృతిచెందిన మాజీ శాసనసభ్యులు శ్రీ సుందరమువరనరసింగరావు, ఉమ్మడి మద్రాస్ శాసనసభ సభ్యులు వోడుగంటి వెంకట సుబ్బయ్య, తెలుకుల జాలయ్యకు ఆంధ్రప్రదేశ్ విధానసభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సుందరమువరనరసింగరావుకు శ్రద్ధాంజలి సమర్పిస్తూ; నరసింగరావు తెలంగాణా పోరాటంలోను, భూసంస్కరణల ఉద్యమంలోను కృషిచేశారని అంటూ ఆయన సేవలను ప్రశంసించారు. నరసింగరావు మరణం రాష్ట్రానికి తీరని లోటని ఆయన అన్నారు.

వోడుగంటి వెంకటసుబ్బయ్య మృతికి తమ సంతాపం ప్రకటిస్తూ. వెంకట సుబ్బయ్య సకుటుంబసమేతంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని, గొప్ప దేశభక్తులని ముఖ్యమంత్రి అన్నారు.

తెలుకుల జాలయ్య (84) పెక్కు ప్రజాహిత సంస్థలకు దానాలు చేసి గుంటూరు పట్టణాభివృద్ధికి మునిసిపల్ చైర్మన్‌గా ఎనలేని సేవచేశారని ముఖ్యమంత్రి నివాళి అర్పించారు.

వారి కుటుంబాలకు విధానసభ తరఫున ముఖ్యమంత్రి, స్పీకర్ శ్రీ దశరథరామిరెడ్డి తమ సానుభూతి తెలియచేశారు.

శ్రీయుతులు వేములపల్లి శ్రీకృష్ణ, కె. రంగారావు, ఎన్. శ్రీనివాసులురెడ్డి, ఏ. శ్రీరాములు, పి.వి.కె. రావు అనంత వెంకటరెడ్డి, ఎడ్లపాటి వెంకటరావులు నివాళి అర్పించారు

సభ్యులు నిముషంపాటు మౌనంపాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆనకట్ట గండిలో కాంక్రీటు దిమ్మలు, బస్తాలు పడవేత

రాత్రింబవళ్లు మరమ్మతు కార్యక్రమం నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి జులై 17—దవళేశ్వరం ఆనకట్ట గండి పూడ్చడానికి విస్తృత స్థాయిలో కార్యక్రమం ప్రారంభమైన కార్యక్రమంలో భాగంగా దవళేశ్వరం వైపున గండిలో 145 లారీలలో తడిసిన కాంక్రీటు దిమ్మలను పడవేశారు. గండికి పశ్చిమభాగంవైపున కాంక్రీటులో నింపిన బస్తాలను పడవేశారు.

గండివద్దగల ప్రాంతంలో పీటమట్టం పెంచడానికి పనులు జరుగుతున్నదని తెలుస్తున్నది మరమ్మతు పనులు రాత్రింబవళ్లు జరుగుతున్నాయి.

ఈస్టర్న్ డెల్టా కెనాల్ ద్వారా 970 క్యూసెక్కులు. వెస్ట్రన్ డెల్టా కెనాల్ ద్వారా 2000 క్యూసెక్కులు. సెంట్రల్ డెల్టా కెనాల్‌ద్వారా 2864 క్యూసెక్కులు నీరు ప్రవహిస్తున్నది. ఈకాల్వలలో ప్రవహించే నీటితో కలిపి అనకట్ట మీదుగా ప్రవహిస్తున్నదీ 144605 క్యూసెక్కులు వుంటున్నదని. గండి ద్వారా అదనపు క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నదని వేదిక్కడ విడుదలైన అధికార ప్రకటనమీద తెలుస్తున్నది.

సముద్ర సంపద ఎగుమతుల లక్ష్యం 2 వేలకోట్లకు నిర్ణయం

కాకినాడ, జులై 17—అయిదవ ప్రణాళికలోనూ 145 కోట్ల రూపాయల మేరకు సముద్ర సంపదను ఎగుమతి చేయాలని సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ నిర్ణయించుకొన్నట్లు డైరెక్టర్ శ్రీ టి.పి.శె. నాయర్ అన్నారు.

భీమవరం రోటరీ క్లబ్ కార్యవర్గం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జులై 18— భీమవరం రోటరీ రోటరాక్ట్ క్లబ్‌ల ప్రత్యేక సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

రోటరీ క్లబ్ కొత్త కార్యవర్గంతో పదవీ విరమణచేస్తున్న రోటరీ క్లబ్ ప్రెసిడెంటు శ్రీ టి. వెంకటరత్నం రోటరాక్ట్ క్లబ్ కార్యవర్గంలో శ్రీ ఎం. పి ఎస్. ఎస్. స్వామి ప్రమాణస్వీకారాలు చేశారు.

భీమవరం తహసీల్దార్ శ్రీ ఎం. రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా ఈ ఉత్సవానికి హాజరైనారు.

డాక్టర్ పి. సత్యనారాయణ రోటరాక్ట్ బులెటిన్ విడుదల చేశారు.

ప్రమాణస్వీకారం చేసిన రోటరీ కొత్త కార్యవర్గం: అధ్యక్షుడు: మేజర్ ఆర్. పి రామారావు. ఉపాధ్యక్షుడు: డాక్టర్ పి.వి.ల పతిరాజు: కార్యదర్శి: వి. సూర్యనారాయణ: సంయుక్త కార్యదర్శి: శ్రీ ఆర్.సత్యనారాయణరావు. కోశాధికారి: శ్రీ కె. వరదరాజమూర్తి. పబ్లిసిటీ-ఎడిటర్: డి.హనుమంతరావు అనీ.

రోటరాక్ట్ క్లబ్ కార్యవర్గం అధ్యక్షుడు: ఎం. రాయి హుజిక్కోలిరావు. ఉపాధ్యక్షుడు: ఆర్. హుజిక్కోలిరావు. కార్యదర్శి: ఎస్. జి. ఎస్. వి. ప్రసాదరావు. సంయుక్త కార్యదర్శి: వి. శ్రీరామచంద్రమూర్తి. కోశాధికారి: వి జయరామయ్య. బార్లెంట్ ఎడిటర్: ఎస్. సత్యనారాయణరావు.

కులాల పేరుతో జరిగే సభలకు మంత్రి ప్రాతికూల్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 18— కులాల పేరుతో సభలు, సదస్సులు జరుపుకోవడం పట్ల రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య తీవ్ర విరసన తెలిపారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని గాంధీ శతాబ్ది స్మారక మందిరంలో జరిగిన ముదిరాజ్ ఎద్దభద్రుల సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్రమంత్రి శ్రీ అంజయ్య ప్రసంగిస్తూ. కులప్రాతిపదికపై జరిగే సదస్సులకు హాజరుకావడం ఇష్టంగా వుండదు. కాని బలవంతంవల్ల రావలసి వచ్చింది. వచ్చినందుకు బాధగు మాటలు చెప్పాలనే భావంతో వచ్చినట్లు పేర్కొంటూ ఆయన ఈ కింది విధంగా మాట్లాడారు:

"దేశంలో రెండే రెండు కులాలు వున్నాయి. వాటిలో ఒకటి అస్తులున్న వారిది. రెండవది అస్తులు లేనివారి అని. దేశ సంపద కులంలో లేదు భూమిలో వుంది. సముద్రంలో వుంది. కాస్తజీవులలో వున్నది. కేవలం కులాలతో దారిద్ర్యం పోదు. విద్యవల్ల శాస్త్రీయ దృక్పథంవల్ల సాంకేతిక నైపుణ్యంవల్ల దారిద్ర్యం పోతుంది.

మనది కుల, మత రహిత రాజ్యం కులాన్ని తెలిపే పేరులోని రెడ్డిరావు, సింగు, ముదిరాజ్ వంటి పదాలను తొలగించాలి. అప్పుడే దేశ సమగ్రత వుంటుంది" అని అంటూ శ్రీ అంజయ్య తమ ప్రసంగాన్ని ముగించారు

తొలుత ఈ సదస్సును రెవిన్యూ మంత్రి శ్రీ పరసారెడ్డి ప్రారంభించారు.

కాసనసభ్యుడు శ్రీ ఎన్ లక్ష్మీనారాయణ అధ్యక్షతవహించారు.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ బాణం శ్రీరాములుమూర్తి విశేష సందేశను ఆవిష్కరించారు

ముఖ్యమంత్రి ఉద్బోధ

[1 వ పేజీ తరువాయి]

పనిచూ అని ప్రజలను దాక్షిణ్యమెంటరీ పిలిలను చూపించే పద్ధతిలో ధాన్ని రాష్ట్రంలో ప్రయోజనకరంగా ఉపయోగించుకొనడంలేదని. కొన్ని రాష్ట్రాలలో పనిమానుకొని ఉపయోగించుకొనడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

"సమాచార శాఖ చరిత్రలో నవశకం"

సమాచార ప్రజా సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీమతి రాజ్యలక్ష్మి అంతకు ముందు పత్రికలకు స్వాగతం చెబుతూ. ఈ శాఖ చరిత్రలో నవశకం ప్రారంభం అయిందని రాష్ట్రం సంక్షేమానికి, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం సంకల్పించిన చర్యలను గురించి ప్రజలలో విశ్వాసాన్ని సమాచార శాఖ అధికారులు నృపించాలని అన్నారు.

హరిజనవాడలు, జాలర్ల వుండే కాలనీలలోను, గిరిజనులు వుండే ప్రాంతాలలోను కమ్యూనిటీ రేడియో సెట్లను నెలకొల్పడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.

అయిదు సంవత్సరాల హరిజన వాడలలో కమ్యూనిటీ రేడియో సెట్లను నెలకొల్పడం జరిగింది. మిగతా హరిజన వాడలలో త్వరలో వాటిని నెలకొల్పుతారని ఆమె వివరించి, విధివిధానాలను అంతిమమైన పని చేయవలసిందిగా సమాచార శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నంలో జాతీయ సేవా పథకం కింద విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమానికి గవర్నర్ శ్రీ ఆర్.డి. భండారే ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. మంత్రులు శ్రీయుతులు ఇబ్రహీం అలీ అన్నారి లంకలావు లక్ష్మణదాసులను ఫొటోలో చూడవచ్చు

జాతీయంచేసిన బ్యాంకుల కృషికి మంత్రి ప్రశంస

న్యూఢిల్లీ, జులై 18—ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్థిక పరంగా గణనీయమైన అభివృద్ధి సాధించడంలో ప్రభుత్వం జాతీయం చేసిన 14 బ్యాంకులు ఎంతో కృషిచేశాయని కేంద్ర రెవిన్యూ బ్యాంకింగ్ శాఖ మంత్రి ప్రొఫెసర్ ప్రణబ్‌కుమార్ ముఖర్జీ పేర్కొన్నారు

శ్రీ ముఖర్జీ బ్యాంకుల జాతీయకరణ వీరవ వార్షికోత్సవం సందర్భంగా నిన్న రాత్రి రేడియో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రభుత్వం జాతీయంచేసిన బ్యాంకుల శాఖలు 1969వ సంవత్సరంలో ఎనిమిది వేల వుండేవని, ప్రస్తుతం ఆ సంఖ్య 21 వేలకు పెరిగిందని అన్నారు.

వచ్చే కొన్ని సంవత్సరాలలో మరింత ఎక్కువగా ఆర్థికాభివృద్ధిని సాధించడానికి వీలుగా ఇతోధికంగా ఈ బ్యాంకులు పని చేయగలవని ఆయన అన్నారు.

ఈ బ్యాంకులు జాతీయకరణకు ముందు రెండు లక్షల మందికి 40 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందచేశాయని కాని ఈనాడు ఈ బ్యాంకుల నుంచి సహాయం పొందినవారి సంఖ్య 27 లక్షలకు పెరిగిందని ఆయన అన్నారు

వ్యవసాయ రంగానికి ఈ బ్యాంకులు 650 కోట్ల రూపాయలను మంజూరుచేశాయని ఆయన తెలియజేశారు

లక్షపదివేల కిలోవాట్ల జనరేటర్ రోటార్ నిర్మాణం

హైదరాబాద్‌లోని బి.హెచ్.ఇ.యల్. చే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 18—థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాలలో ఉపయోగించడానికి వనికి వచ్చే 1.10 000 కిలోవాట్ అత్యధిక శక్తిగల "జనరేటర్ రోటార్"ను హైదరాబాదులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థ రూపొందించింది

"స్కాడా ఎక్స్‌పోర్ట్" కంపెనీ అందజేసిన 30 లక్షల రూపాయల అర్థరుపేరకు సంస్థ దీనిని రూపొందించింది

కొన్ని పరీక్షలు నిర్వహించిన అనంతరం. ఈ నెల 14వ తేదీన దాని బొందాయికి పంపించారు. అక్కడి నుంచి దాని ఎగుమతి చేస్తారు

ఇ కిటి అత్యధిక శక్తివంతమైన రోటార్‌ను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థ ఎగుమతిచేయడం దేశంలో ఇదే మొదటిసారి అని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గ్రూప్ జనరల్ మేనేజర్ శ్రీ యం ఆర్ నాయుడు తెలియజేశారు

ఈ నెల 23 న తిలక్ జయంతి

హైదరాబాద్‌లో నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జులై 18 — తిలక్ జయంతి స్వాతంత్ర్య సేనాని శ్రీ చంద్రశేఖర్ ఆజాద్. శ్రీ వి. కె దత్తుల సంస్మరణ సభలు ఈ నెల 23 వ తేదీన హైదరాబాదు సుల్తాన్ బజారులోని పబ్లిక్ కాంగ్రెస్ కమిటీ భవనంవద్ద జరుగుతాయి.

పబ్లిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం అధ్యక్షత వహిస్తారు.

ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రసంగిస్తారు.

ఇండియన్ బరన్ అండ్ స్టీల్ కంపెనీని జాతీయంచేస్తూ ఆర్డినెన్స్ జారీ

న్యూఢిల్లీ జులై 17— ఇండియన్ బరన్ అండ్ స్టీల్ కంపెనీని జాతీయం చేస్తూ రాష్ట్రపతి నేడాక ఆర్డినెన్సును జారీ చేశారు. ఈ సంస్థ యాజమాన్యాన్ని ప్రభుత్వం 1972లోనే స్వీకరించింది.

రాష్ట్ర ప్రభుత్వాలు, ఎల్. ఐ. సి. యూనిట్ ట్రస్టు జనరల్ ఇన్సూరెన్సు కంపెనీలు దీనికి సహా ఇతరసంస్థలు. వ్యక్తులు సూచించే వాటాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి ఈ ఆర్డినెన్సు అవకాశం కల్పిస్తుంది.

సంవత్సరం తర్వాత తిరిగివచ్చిన విదేశీ పోస్టల్ పార్సెల్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జులై 18—గుంటూరు నుంచి విదేశాలకు సంపన్న ధర పార్సెల్ పంపిన సంవత్సరం లోపుగా తిరిగి వచ్చిన పార్సెల్ నిన్న గుర్తించి పట్టుకున్నారు. గుంటూరు సెంట్రల్ పోస్టాఫీసులో పనిచేస్తున్న ప్రమోద గ్రేడియర్ పేర్కొనుటకు: చుట్టుపక్కల లోని చుట్టాలు దేశంలో నివసిస్తున్న వారు పండుగ సంబరాలకు పిలిచి పార్సెల్ పంపారు. ఈ పార్సెల్ తిరిగి గ్రేడియర్ "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో తెలియచేశారు.

మధిర రైల్వే ఉద్యోగుల కార్యవర్గ సమావేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మధిర, జులై 18 — దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం మధిర బ్రాంచి కార్యవర్గం సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది

కార్యవర్గం అధ్యక్షుడు శ్రీ వై వెంకటేశ్వరరావు రైల్వే ఉద్యోగులకు ఎక్కువ ప్రయోజనాలు చేకూరే విధంగా అప్పుస్థాయిలలోను సంప్రతింపులద్వారా సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రభుత్వంతో సామరస్య ధోరణిలో వ్యవహరిస్తూ మధిర బ్రాంచి చేస్తున్న సేవలను వివరించారు

ఆయా ప్రాంతాలలో లభించే వ్యవసాయ యోగ్యమైన భూములు సాగుకు సంబంధించి రైతు సమస్యలు పొందాలని ఉద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

బ్రాంచి కార్యదర్శి శ్రీ ఎ. కె ముత్తుకరుప్పన్ సంఘ సభ్యులు పనిచేసిన కోరికలను విని వాటి సాధనకు ప్రయత్నించగలమని హామీ ఇచ్చారు

నిర్వహణ సిబ్బందికి యస్. డి ఎ చెల్లింపు విషయమై తాను జరిపిన చర్చలపై వెంటనే చర్య తీసుకున్నందుకు అధికారులకు ఆయన కృతజ్ఞత తెలియచేశారు

విధి నిర్వహణలో గాయపడినప్పుడు డేవిడ్ సహాయార్థం సంఘ సభ్యులనుంచి సహాయం చేసిన రెండు వందల రూపాయలను అతని తండ్రి శ్రీ డేవిడ్‌కు అందజేశారు

బ్రాంచి సహాయ కార్యదర్శి శ్రీ యం పి. రావు వందన సమర్పణ చేశారు.

యు. జి. సి. వేతనాలు పొందడానికి యోగ్యతలు

ఆగస్టులో కమిటీచే నివేదిక సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జులై 18— కళాశాల అధ్యాపకులకు యు జి.సి వేతనాలు ఇవ్వడానికి యోగ్యతలు నిర్ణయించడానికి నియమించిన కమిటీ తన నివేదికను ఆగస్టులో సమర్పిస్తుంది.

ఈ విషయాన్ని ఉస్మానియా వైస్-ఛాన్సలర్ శ్రీ పి జగన్మోహనరెడ్డి నేటి ఉదయం ఇక్కడ ప్రకటించారు

శ్రీ రెడ్డి యు జి సి వేతనాల సమస్యపై ముగ్గురు సభ్యులతో నియమించిన కమిటీలో సభ్యుడు

ఆయన నేటి ఉదయం ఇక్కడి తెలంగాణా ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం సమక్ష వారికి మహాసభను ప్రారంభించారు.

యు జి. సి వేతనాలు అధ్యాపకులకు ఇచ్చే సమస్యపై కొన్ని యోగ్యతలను కమిటీ నిర్ణయిస్తుందని ఈ వేతనాలు ఇవ్వడానికి ఎం ఎ ఎల్ డిగ్రీలు లాంటివి అవసరమని ఆయన సూచన ప్రాయంగా చెప్పారు

ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ పి జగన్మోహనరెడ్డి జులై 21వ తేదీనుంచి ఇక్కడి లా కాలేజీలో బోధన తరగతులను నిర్వహిస్తారు

ఆయన ఈ విషయం ఈ సభలో ప్రకటించారు

తాము బోధిస్తున్న అంశాలలో ఆధునిక పరిణామాలను తెలుసుకొంటూ వుండాలని ఏలో పాఠక సంవత్సరాలక్రితం గడిచిన పరిజ్ఞానంతో బ్రతికేయరాదనినూడా అధ్యాపకులకు ఆయన హితవు చెప్పారు.

మొన్నటివరకు కొందరు ఎం. ఎస్‌సి విద్యార్థులు తనను కలుసుకొన్నారని తాను ప్రశ్నించగా వైరింగ్ జరిపే ఒక ప్రయోగం గురించి తమకు ఏమీ తెలియదని వారు చెప్పినట్లు శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

విజ్ఞానాన్ని ఆర్జించాలని హితవు చెప్పారు.

చోరి ఆరోపణపై హింసించగా ఒకరి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్ జులై 18— చేతి గడియారాన్ని దొంగిలించాడనే ఆరోపణపై ఒక పిల్లవాడిని, అతని తల్లిదండ్రులను 15 మంది అగ్రవర్ణాలవారు చిత్రహింస పెట్టిన ఫలితంగా తండ్రి మరణించిన విషాదసంఘటన గుంటూరు జిల్లా నాయుడుపేట దగ్గరలో వరసారెడ్డికండ్రికలో గత బుధవారంనాడు జరిగినట్లు పోలీసు ప్రధాన కార్యాలయంనుంచి జారీ అయిన ఒక ప్రకటన పేర్కొంటున్నది.

చేతి గడియారాన్ని దొంగిలించారని తుపాకుల వెంకటయ్యను అతని కుమారుడు వెంకటయ్యను భార్య పోలమ్మను, పల్లి రెడ్డి కస్తూరిరెడ్డి మరి 15మంది కలసి కస్తూరిరెడ్డి ఇంటికి తీసుకువెళ్ళి కర్రలతోను, ఇనుప చువ్వలతోను బాదినట్లు ఆ ప్రకటన పేర్కొంటున్నది. తీవ్రంగా గాయపడిన వారిని మరుసటిరోజు ఉదయం వరకు అక్కడి వుంచి మరల హింసించగా తుపాకుల వెంకయ్య స్పృహ కోల్పోవడం జరిగింది. అతడిని నాయుడుపేట ఆసుపత్రికి తీసుకువెడుతుండగా మరణించాడు. గాయపడిన పోలమ్మ, వెంకటయ్యలను చికిత్స కోసం పంపడం జరిగింది.

హైదరాబాద్, జులై 17— పెయింటర్ సమ్మెకారుడు, యువ వ్యవహారాల మంత్రి గారు జనరల్ గారిద్దరూ అధ్యక్షులు నేడు నియమితులైనారు. ప్రస్తుతం వీరు పాలనా వ్యవహారాలను నిర్వహిస్తున్నారు. సమీక్షకులు ఈ నియామకం చేసారు.

విద్యుచ్ఛక్తి పెరుగుదల

[1 వ పేజీ తరువాయి]

శాలలు కల్పించనున్నామని రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జి రాజారామ్ ప్రకటించారు. దానితో రాష్ట్రంలో మొత్తం విద్యుదుత్పాదకశక్తి 1800 మెగావాట్లకు పెరుగుతుంది 1974-75 వ సంవత్సరంలో రాష్ట్రంలో 670 మెగావాట్ల విద్యుచ్ఛక్తిమాత్రమే ఉత్పత్తి అవుతూవుండేది

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో ఆంధ్ర ప్రదేశ్ స్వయంసమృద్ధిని మాత్రమే కాక మిగులును కూడా సాధించగల స్థితిలో వున్నదని శ్రీ రాజారామ్ చెప్పారు

1975-76 లో రాష్ట్రంలోని 706 గ్రామాలకు 147 శివార్లకు విద్యుచ్ఛక్తి సరఫరా జరిగిందని ఆయన ప్రకటించారు దానితో విద్యుచ్ఛక్తి సరఫరా పొందిన గ్రామాల సంఖ్య 1930 కు పెరిగిందని రాష్ట్రంలోని మొత్తం గ్రామాలు 27 445 అని ఆయన తెలిపారు

దాదాపు 11 570 జరిగేపని పంపులకు విద్యుత్ సరఫరా జరిగిందని దానితో రాష్ట్రంలో వ్యవసాయ సంబంధమైన కనెక్షనల సంఖ్య మూడు లక్షలను మించిపోయిందని ఆయన ప్రకటించారు

జాడ

గుంటూరులో బ్యాంకి చెక్ ఫోర్జరీ చేసి 27 వేల అపహరణ: ఉద్యోగి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి)

గుంటూరు, జులై 18— బ్యాంకి చెక్ ఫోర్జరీచేసి 27,120 రూపాయలు అపహరించాడనే ఆరోపణపై గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంటుగా పనిచేస్తున్న ఉలమయ్యను మొన్న ఇక్కడి అరెస్టు చేసినట్లు గుంటూరు పోలీసు స్పెషల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి నేడు తెలియజేశారు.

జిలా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో పనిచేస్తుండగా, జూన్ నెలలో ఆరోపణ ఈ నేరం చేసినట్లు తెలుస్తున్నది.

తర్వాత ఉలమయ్య పరిషత్ కార్యాలయానికి బదిలీ అయినాడు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సుబ్బారావు పంతిలాన్ని పోర్జరీచేసి యూనైటెడ్ బ్యాంకు నీల నిర్మాణం పేరిట గుంటూరు కేంద్ర సహకార బ్యాంకిలో డిపాజిట్ చేసిన దాని మీద ఆరోపణ ఈ మొత్తాన్ని అపహరించాడు.

ఇతని స్థానంలో కొత్తగా వచ్చిన సూపరింటెండెంటు లెక్కలను పరిశీలిస్తుండగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం బయట పడిన వెంటనే అధికారులు పోలీసులకు తెలియజేశారు.

గుంటూరు కొత్తపేట పోస్టాఫీసు పక్కన పనిచేస్తున్న ఉలమయ్యను అరెస్టు చేశామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలియజేశారు.

ఉలమయ్యను ఉద్యోగంనుంచి సస్పెండ్ చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పశ్చిమబెంగాల్‌లో ప్రతి 150 మందికి ఒక దేవాలయం

కలకత్తా జులై 18— పశ్చిమబెంగాల్‌లో ప్రతి 150 మందికి ఒక దేవాలయం చొప్పున వున్నది.

రాష్ట్రంలో మొత్తం 89 873 ఆరాధనా స్థలాలున్నట్లు 1971 జనాభా లెక్కల సేకరణలో తేలింది

గ్రామీణ ప్రాంతాలలో చిన్న పెద్ద దేవాలయాలు 82,105 దాకావున్నాయి.

మిడ్నాపూర్ జిల్లాలో 15 వేలు 24 పరగణాల జిల్లాలో 9,840 బుర్దివాన్ జిల్లాలో 7,320 దేవాలయాలు వున్నాయి.

అన్ని జిల్లాలోకన్నా తక్కువ దార్జిలింగ్ జిల్లాలో (435) వున్నాయి.

కలకత్తా నగరంలోని 30 లక్షల మంది ప్రజలకు 816 దేవాలయాలు, ఆరాధనా స్థలాలు మాత్రమే వున్నాయి.

హైదరాబాదులో హరిజన యువకుని ఆదర్శ వివాహం

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి)

హైదరాబాద్, జులై 18— వర్ణాంతర వివాహాలు చేసుకునేవారికి, వారి సంతానానికి ఉపాధి కల్పన విద్యా రంగాలలో రక్షణ కల్పించే విధంగా రాజ్యాంగ సవరణ చేయవలసిన అవసరాన్ని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పేర్కొన్నారు.

రాష్ట్ర కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యాన గాంధీ జ్ఞానమందిరంలో నిన్న పాయం త్రం జరిగిన నవ్యమానవత వివాహం సందర్భంగా ప్రసంగిస్తూ ఈ సవరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు చాలవని అన్నారు.

గతంలో కన్నా వితంతు వివాహాలు వర్ణాంతర వివాహాలు పరిపాటి మారిందని. కళాశాల విద్యార్థులు ఎవరికీ చెప్పకుండా వివాహం చేసుకుంటున్నారని అంటూ ఈ సామాజిక దృక్పథాన్ని ఎవరు అభినందిస్తారని అన్నారు.

కులాలు నశిస్తే తప్ప దేశ సమైక్యత సుస్థిరం కాదు అని, వర్ణాంతర వివాహాలు ప్రోత్సహించే కుల నిర్మూలన సంఘానికి ప్రభుత్వం సంపూర్ణ మద్దతు సహకారం వుంటుందని ఆయన అన్నారు.

సంఘం అధ్యక్షులు శ్రీ వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తే వర్ణాంతర వివాహాలకు సంసిద్ధంగా వున్నారని కాబట్టి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో ప్రముఖత్వం ఇవ్వాలని కోరారు.

ఈ సంఘం ఇంతవరకు 500 వివాహాలు చేయించిందని ఆయన చెప్పారు.

సర్వోదయ నాయకులు ప్రభాకర్‌జీ న్యాయమూర్తి కె. పుట్టయ్య ఇ. వి. వరయ్య ప్రభృతులు ప్రసంగించారు.

కొయిత శ్రీ రామారావు స్వాగతం చెప్పారు.

ప్రత్యేక వివాహాల చట్టం క్రింద హరిజన యువకుడు శ్రీ రాయిలు వర్ణాంతర వివాహం చేసుకున్న దంపతులకు హార్తి ఇమారి జ్యోత్స్నకు వివాహం జరిగింది

ముఖ్యమంత్రి ప్రభృతులు వారిని ఆశీర్వదించారు.

కొత్తదు అవివృద్ధి పథకంక్రింద సుబాయిపై వ్యాన్సుపు చేసిన ఎంపికల చెక్కు త్రవ్వకాన్ని పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ బూమి అభివృద్ధి బ్యాంకి అధ్యక్షులు శ్రీ వి. రత్నసభాపతి

'బిక్షవోలు, ఈస్ట్రన్ డ్రైన్‌లపై లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు'

—అధికారులకు రైతుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి)

కాకినాడ జులై 18— రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ టి.ఎన్ అర్ రావు, వ్యవసాయ కళాశాలకు చెందిన డాక్టరు ఎ అప్పారావు నిన్న కొవ్వాడ అడ్డుతవురం గ్రామాలను సందర్శించారు. గోదావరి అనకట్టకు గండిపడిన కారణంగా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి వారు రైతులతో చర్చించారు.

కాకినాడ, పామర్రు కోల రోడ్ వైపుగల కాలువలు, ఈస్ట్రన్ డ్రెయిన్‌లపై లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు అమలుపరచాలని కోరుతూ రైతులు ఈ అధికారులకు వినతి పత్రం సమర్పించారు ఈ పథకాలు పల్లి, అచ్యుతాపురం, కొవ్వాడ రేవేరు పీఠిగ ఇంద్రపాలెం, గుండెపల్లి గ్రామాలలో మూడువేల ఎకరాలు పారుచేయవచ్చునని వారు పేర్కొన్నారు సర్వేలు, లేక ఖుణాల ప్రాతిపదికపై పథకాలు సరఫరా చేయవలసిందిగా రైతులు అర్థించారు.

రైతులు సహకారం సంఘం ఏర్పాటు చేసుకోవాలని శ్రీ రావు సలహా ఇచ్చారు. ఒక పథకాన్ని యాభైమంది వలసిందిగా ఆయన కోరారు రైతులు ఖుణాల ఖర్చులతో నిమిత్తం చేకూడా వితరాలు సమకూర్చేయవలసిందిగా శ్రీ రావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

యూరప్‌లోని అమెరికన్ సేనలు

ఉపసంహరణ తగదని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ హెచ్చరిక

వాషింగ్టన్ జులై 18— ఐరోపా నుంచి మధ్యధరా ప్రాంతం నుంచి అమెరికా తన సేనలను ఉపసంహరించుకొన్నట్లయితే ప్రమాదం దిశగా బలాబలాల సమతుల్యతకి తీవ్రమైన విఘాతం ఏర్పడుతుందని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ హెల్ముట్ స్మిత్ హెచ్చరికకు చేశారు.

ఆయన వాషింగ్టన్ నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ పోలిమెడ సామ్యాన్ని విస్తరణను ముఖ్యంగా సముద్ర దేశాలను ఆక్రమించుకొనడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించడానికి పశ్చిమ దేశాలమధ్య సహకారం పటిష్టం కావాలని విజ్ఞప్తి చేశారు

పశ్చిమజర్మనీ ఛాన్సలర్ అమెరికా ప్రెసిడెంట్‌తో 90 నిమిషాలసేపు సంభాషించారు

సంభాషణల అంతరం వైట్‌హౌస్ నుంచి ఎత్తివేయబడిన వెలువడింది.

పారిశ్రామికంగా అభివృద్ధి పొందిన దేశాలు ప్రపంచోత్పత్తిలోనుంచి కోటాకొనడానికి చేసే కృషిని ప్రోత్సహించడంలో బలం ప్రపంచోత్పత్తిని ఎదుర్కొనే ఆవశ్యకతను ఉగ్రదిస్తూ వ్యూహరచనకాలో సలహాన్ని దేశాల నాయకులు నిర్ణయాలు తీశారు. ఆ నిర్ణయాలను అమలు పరచవలసిన అవసరం ప్రెసిడెంట్ ఫోర్డు ఛాన్సలర్ ఉల్ సంభాషణలు జరిపినట్లు వైట్‌హౌస్ నుంచి వెలువడిన పత్రికా ప్రకటన పేర్కొంది.

ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఉమ్మడి మార్కెట్టులు మందిని దేశాలపై పశ్చిమ జర్మనీ పెత్తనానికి ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు.

"దేశసమైక్యతను పరిరక్షించండి"

గ్రామీణులకు తమిళనాడు గవర్నర్ ఉద్బోధ

మద్రాస్ జులై 18— దేశాన్ని ఎట్టిస్థితిలో, దాని సమైక్యతను, స్వాతంత్ర్యాన్ని ఏ విధంగాను ప్రమాదం సంభవించకుండా చూడవలసిందిగా ప్రజలను తమిళనాడు గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిన్న ఇక్కడి కోరారు

"హిమాలయాలు కన్యాకుమారి" అనే అంశం గురించి ఇక్కడి లిబరరీ భవనం ఏర్పాటుచేసిన సదస్సుకు గవర్నరు ప్రారంభోత్సవం చేస్తూ, గాంధీజీ నెహ్రూ తమ ప్రాణాల కంటే కూడా విలువైనదిగా దేశస్వాతంత్ర్యాన్ని పరిగణించి పెంపొందించారని. దాన్ని ప్రజలు పరిరక్షించుకోవాలని అన్నారు.

ఉద్యోగ నిర్వహణకు కావలసిన శక్తిసామర్థ్యాల పరిశీలన: చవాన్ సూచన

న్యూఢిల్లీ జులై 18— ప్రస్తుత కాలంలో మానవ శక్తిని గురించి ముందుగా అంచనా వేయడం కంటె ఉద్యోగాలు, కార్యకలాపాల నిర్వహణలో ఆధునాతన నైపుణ్యాలు, పాటవాన్ని గురించి అధ్యయనం చేయడం అత్యంత ముఖ్యమని విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ పేర్కొన్నారు.

ఈ విధమైన అధ్యయనంవల్ల విద్యా సౌకర్యాలు, తదితర మైనవాటికి దేశం అవసరాలకు సరిపోని విధంగా ఉత్పత్తి అయి పెట్టుకోకుండా ముందు జాగ్రత్త పరిహరించి నిలువుకలదని ఆయన అన్నారు.

అప్లయిడ్ మ్యూనిపల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ జనరల్ కౌన్సిల్ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ చవాన్ పై విధంగా మాట్లాడారు, శ్రీ చవాన్ ఆ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు కూడా.

అయితే ప్రణాళికను సమర్థంగా అమలుజరపడం, అరవ ప్రణాళికకు ప్రాతిపదిక సిద్ధం చేసుకోవలసివుండడం వల్ల వచ్చే రెండు సంవత్సరాల కాలం కొంత క్లిష్టమైనదని. అయితే, అత్యంత పరిస్థితివల్ల వాటిని పరిశీలన సమగ్రంగా వినియోగించుకుని, ఉద్యోగ కల్పన మొదలైన జాతీయ సమస్యలను పరిష్కరించుకొనడానికి ధైర్యంగా కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు.

"ఉద్యోగ కల్పన" అంటే విద్యార్థులు శిక్షణపొందినవారికి మాత్రమే ఉద్యోగాలు చూపించడం కాదని. కార్మిక వర్గానికి అంతటికి ఉద్యోగాలు కల్పించాలని ఆ మాటకు అర్థమని ఆయన వ్యాఖ్యానించారు.

వాస్తవానికి కార్మిక శక్తిని పరిపూర్ణంగా ప్రయోజనకరంగా ఉపయోగించుకునే విధంగా మానవశక్తి వినియోగ పథకాలను రూపొందించవలసి వున్నదని ఆయన అన్నారు.

హస్తకళల నిపుణులు, సాంకేతిక, వృత్తి విద్యనిపుణులు, మేనేజర్ స్థాయిలో ఆయా ఉద్యోగాలకు సంబంధించి ఆయా వ్యక్తుల నేర్పు, నాపుణ్యాన్ని గురించి సమగ్రమైన అంచనావేయాలని ఆయన అన్నారు.

విద్యావేత్తలకు, ప్రభుత్వానికి వచ్చే రెండు సంవత్సరాలకు అవసరమైన సమాచారాన్ని గురించి ఇప్పటికిప్పుడే వీలున్నంత విపులంగా అందజేస్తే దేశానికి ఎంతో సేవ చేసినట్టు కాగలదని ఆయన పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తిబోర్డులచైర్మన్‌ల సమావేశ ప్రారంభం

న్యూఢిల్లీ జులై 18— రేపు ఇక్కడి ప్రాంతీయ కార్యాలయ రాష్ట్రీయ విద్యుచ్ఛక్తి బోర్డుల చైర్మన్‌ల రెండు రోజుల సమావేశం 1976-77 ఆర్థిక సంవత్సరం నుంచి మూడేళ్లలో అనుసంధానం కావలసిన 8500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని శక్తి నిచ్చిన ఒక కార్యక్రమాన్ని అమలుచేయడం జరుగుతుంది

రాష్ట్రవిద్యుచ్ఛక్తిబోర్డులు అయిదవసంవత్సర ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో (1974-75 1975-76) మొత్తం 3500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి శక్తిని నాటిందాయి

ఈ మహాసభలో ఈ కార్యక్రమం గురించి చర్చించడంతోపాటు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులు ఎనర్ ఇంజనీరింగ్ సర్వీసుల సంస్థపునర్వ్యవస్థీకరణ ద్వారా సాధించిన ప్రగతి గురించి సమీక్షిస్తాయి

లఘు పరిశ్రమల సహాయానికి నాల్గు ప్రాంతీయ కేంద్రాలు

మద్రాస్ జులై 18—చిన్నతరహా పరిశ్రమలకు సహాయపడేందుకు రాష్ట్రం ప్రాంతీయ కేంద్రాలు నాలుగింటిని నెలకొల్పాలని లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థ (సిడికో) సంకల్పించింది కేంద్రప్రభుత్వ పరిశ్రమలు, పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ ఎన్ కర్మ నిన్న ఇక్కడ ఈ సంగతి చెప్పారు.

గండిలోని లఘుపరిశ్రమల సౌకర్యాల సంస్థ తయారుచేసిన ఒక పరిశీలన నివేదికను ఆయన విడుదలచేస్తూ, ఈ కేంద్రాలను వర్తమాన సంవత్సరంలో 47 లక్షలరూపాయలు కేటాయించారని. వాటిలో ఒకదాన్ని మద్రాస్‌లో నెలకొల్పడం జరుగుతుందని కూడా అన్నారు

విజయవాడలో ప్రభుత్వ ముద్రణాలయం

పురోగతిపై మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి)

విజయవాడ జులై 18— ముద్రణాలయాలలో నెలకొల్పబడిన ప్రభుత్వ ముద్రణాలయం కోసం రెండున్నర ఎకరాల స్థలం సేకరణ పూర్తి అయింది. అక్కడ ప్రస్తుతం ఆఫ్రాట్ రోడ్డు నిర్మాణాన్ని మునిసిపాలిటీ చేపట్టింది అన్నారు శ్రీ ఎన్ మంత్రి శ్రీ ఆసిఫ్ పాషా చెప్పారు.

నేటి ఉదయం విలేకరులతో మాట్లాడుతూ ఈ ముద్రణాలయం మొదటగా ముసిపిపాలిటీలు. ప్రభుత్వ శాఖలకు అవసరమైన వారాలు రసీదులు ముద్రిస్తుంటాయని అన్నారు. ప్రస్తుతం కర్నూలు, హైదరాబాద్ ముద్రణాలయాలలో ముద్రణాలయం పీటిని విజయవాడలోని ముద్రణాలయం పీటిని ముద్రించడంవల్ల రవాణా ఖర్చులు చాలా కలిసివస్తాయని మంత్రి తెలిపారు.

ముద్రణాలయాల డైరెక్టరు శ్రీ వి. నారాయణరావుతో కలిసి మంత్రి మొన్ని స్థలాన్ని పరిశీలించి పరిశీలించి తెలుసుకున్నారు. ముద్రణాలయానికి 32 లక్షల రూపాయలు బడ్జెట్ అవుతుంది. 250 మందికి ఉపాధి లభిస్తుంది. మరి అనుకున్నట్లల్లో ముద్రణాలయం పని ప్రారంభించబడుతుందని మంత్రి తెలిపారు.

"ధరల పెరుగుదలను అనుమతించబోము"

—కేంద్ర మంత్రి శ్రీ షిండే స్పష్టీకరణ

బారియానా, జులై 18— అహోరాత్రాలు ధరల పెరుగుదలను అనుమతించబోమని. ధరల పెరుగుదలను నిరోధించేందుకు నిల్వలను ముఖ్యంగా ఆహార ధాన్యాలను తగినన్ని విడుదలచేయాలనుకుని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ పి షిండే నిన్న ఇక్కడి ఉద్ఘాటించారు

ఆయన పత్రికావారితో మాట్లాడుతూ ఇటీవల ఉత్పత్తి కారణంగా ఆరిప్ ఉత్పత్తుల ఎగుమతి అనుకూలమైన మార్పులు వచ్చాయని అన్నారు.

ఉత్తర హిందూదేశంలో వర్షాలు, ప్రత్తి పేలుకగా పండంలకు దోహదం చేశాయని ఆయన పేర్కొన్నారు

ఎక్కువ కోస్తాలో వర్షాలు తక్కువగా కురిశాయని అయితే ఆరిప్ పంటలకు అక్కడి తక్కువ ప్రాధాన్యత వుందని ఆయన తెలిపారు.

ఆరిప్ ఉత్పత్తి అక్కడ్లను ప్రస్తావిస్తూ, ఇటీవల ముఖ్యంగా త్రుటలో వర్షాలు అనేంతగా అక్కడ్లను పెంచినట్టు మంత్రి చెప్పారు.

ప్రాంతాల వారీగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించడంవల్ల ఆహార్యకతను ముఖ్యమంత్రుల సమావేశంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వక్కాణించినట్లు శ్రీ షిండే చెప్పారు

రాష్ట్రపతిచేనాల గుండ ఒలింపిక్ స్టాంపుల విడుదల

న్యూఢిల్లీ జులై 18— మాంట్రియల్‌లో 21 వ ఒలింపిక్ పోటీల ప్రారంభానికి సూచనగా నాలుగు పోస్టల్ స్టాంప్‌లను రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నిన్న పార్లమెంట్ భవనంలో విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, దేశాల మధ్య స్నేహాన్ని పెంపొందించేందుకు ఒలింపిక్ పోటీలు తగిన సందర్భాలని అన్నారు

కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎన్. డి తర్క ప్రసంగిస్తూ. ఒలింపిక్ పోటీలలో పాల్గొనే దేశాల మధ్య సుహృద్భావం, అవగాహన కలిగించేందుకు ఈ స్టాంపులు ముద్రించబడ్డాయి చెప్పారు.

పట్టణ భూముల చట్టం అమలు తీరు పరిశీలన: కేంద్ర సంఘంచే

న్యూఢిల్లీ జులై 18— పట్టణ భూముల 1976 వ సంవత్సరం చట్టాన్ని (పరిష్కరించిమిది.(ప్రమాణంపేరే) అమలుపరిచడానికి వివిధ రాష్ట్రప్రభుత్వాలు ఇంతవరకు నెలకొల్పిన ప్రభుత్వ యంత్రాంగంగురించి కేంద్ర ప్రభుత్వం సమీక్ష జరుపుతుంది

జయపూర్‌లో రేపటినుంచి (19వ తేదీ) నుంచి రెండు రోజులు జరిగే పట్టణ భూముల పరిమితి చట్టం అమలు గురించి కేంద్ర ఏర్పాటు చేసిన సమన్వయసంఘం సమావేశంలో ఈ అంశం పరిశీలనకు వస్తుంది. కేంద్ర ప్రభుత్వ పనులు, గృహాల శాఖ కార్యదర్శి శ్రీ ఎన్. జి కాయితీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

ఈ చట్టాన్ని అమలు జరిపే విషయంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతెంత దయం కేటాయించినదీ ఈ సంఘం పరిశీలిస్తుంది. పథకాల నిర్మాణానికి ఇతోధికంగా భూములు లభించడానికి వీలుగా ఒకవేళ పథకం నిర్మాణానికి అవసరమయితే; కనీస భూమిని మాత్రమే కేటాయించే దృష్టిలో పథకాల నిర్మాణానికి సంబంధించిన కొత్త నిబంధనలను రూపొందించడానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు గైకొన్న, తీర్మానాలు కూడా ఈ సంఘం పరిశీలన చేస్తుంది

ఈ చట్టాన్ని అమలు జరిపే విషయంలో పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా తీర్మానాలు గైకొన్నట్టు రాష్ట్రాల నుంచి వచ్చిన వివిధ దికలు సూచిస్తున్నాయి

చట్టాన్ని అమలు జరిపే అధికారులను నియమించడం, ఇందుకు ఉపయోగపడే పారాలను అర్థం చేయించడం, ప్రజలకు వాటిని నామమాత్రపు ధరకు లభించేయడం వంటి స్థలాలను, పట్టణ ఆస్తులను అస్థిరతకు అనుమతి కోరుతూ వచ్చిన దరఖాస్తులనంటివి రాష్ట్ర ప్రభుత్వాలు గైకొన్న తీర్మానాలలో కలవు

పిటిషనర్లు చట్టం అమలు జరుగుతున్న తీరును పరిశీలించే నిమిత్తం ఉన్న కారణంతో సమన్వయ సంఘాలను రాష్ట్ర ప్రభుత్వాలు నియమించాయి.

పట్టణ భూముల వ్యవహారాలను పరిశీలించడానికి ట్రిబ్యూనల్స్‌ను కూడా పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పరిచినట్టు జరిగింది అయితే భూములను అని ఇప్పుడు సర్వే చేయిస్తున్నాయి. చట్టాన్ని అమలు జరిపడానికి అనువు నిర్మాణపు పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేశాయి.

మొదలియార్ మృతికి రాష్ట్రపతి శ్రీ అహ్మద్ సంతాపం

న్యూఢిల్లీ జులై 18 — మద్రాసులో డాక్టర్ ఎ. రామస్వామి మొదలియార్ మృతిపట్ల రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ తన విచారాన్ని వ్యక్తం చేశారు.

తమిళనాడు గవర్నర్‌కు ఒక సందేశం పంపుతూ, "డాక్టర్ మొదలియార్ మరణ వార్త నాకు తీవ్ర విచారాన్ని కలిగించింది. ఆయన మరణంతో దేశం ఒకమేధావి వ్యక్తిని. గొప్ప పరిపాలనా దక్షుడిని, ప్రముఖ విద్యావేత్తను కోల్పోయింది. డాక్టర్ మొదలియార్ అటుంటివారికి నా తీవ్ర సంతాపాన్ని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను" అని అన్నారు.

శ్రీ అరుణాచలం విచారం

మద్రాసు జులై 18— డాక్టర్ రామస్వామి మొదలియార్ మృతిపట్ల అఖిల భారత పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎం. వి. అరుణాచలం తన విచారం వ్యక్తం చేశారు. డాక్టర్ మొదలియార్ మరణంతో మనం గొప్ప రాజనీతిజ్ఞుడిని కోల్పోయామని ఆయన అన్నారు

శ్రీ సుఖాడియా సంతాపం

మద్రాసు, జులై 18— తమిళనాడు గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా డాక్టర్ మొదలియార్ మరణంపట్ల తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేశారు. ఆయన మరణంతో "దాక్షిణాత్య తన పుత్రులలో అగ్రగణ్యుని కోల్పోయింది" శ్రీ సుఖాడియా తన సంతాప సందేశంలో పేర్కొన్నారు దేశంలో వారిక్రమంగా విస్తృతికి డాక్టర్ మొదలియార్ గణనీయమైన కృషి చేశారని శ్రీ సుఖాడియా అన్నారు.

తపాలా సౌకర్యాల విధ్వంసం నివారణ చర్యలు

మద్రాసు జులై 18— విధ్వంసకర్యలవల్ల తంతి, తపాలా సౌకర్యాలు దెబ్బతిన్న ప్రాంతాలలో త్వరితగతిన వాటిని పునరుద్ధరించ కూడదని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

పోస్టర్ ఆఫీసు నాశనం చేయడం, టెలిగ్రాఫ్ తీగలను, కేబుళ్ళను దొంగిలించడం వంటి అక్రమాలను నిరోధించడానికే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి శ్రీ జగన్నాథ్ ఎహోడియా పేర్కొన్నారు

కొత్తగా స్థాపించిన ఒక టెలిగ్రాఫ్ కార్యాలయానికి శ్రీ ఎహోడియా ప్రారంభోత్సవంచేస్తూ గ్రామీణ ప్రాంతాలలో తంతి తపాలా శాఖ ఆస్తులను పరిరక్షించే బాధ్యత పంచాయతీలకు, స్థానిక సంస్థలకు అప్పగించే బాధ్యత ప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు వెల్లడించారు.

తమ శాఖ ఆస్తులను రక్షించడానికి ప్రత్యేకంగా పోలీసులను నియమించడం సాధ్యంకాదనికూడా ఆయన తెలియజేశారు.

అత్యవసర పరిస్థితి ప్రకటనానంతరం తంతి-తపాలా శాఖలో క్రమశిక్షణ, సమర్థత పెరగడంవల్ల ప్రజలకు బాగా సేవ చేయగలుగుతున్నట్టు ఆదాయం పెరిగినట్టు మంత్రి వెల్లడించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మద్రాసు టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ శ్రీ వి. ఆర్. వేణుగోపాల్ ప్రసంగిస్తూ, అంతర్జాతీయ టెలెక్స్ సర్వీసు త్వరలో మద్రాసులో నెలకొల్పనున్నట్టు తెలియజేశారు.

హైదరాబాద్ జిల్లాలో నమూనా గ్రామం ఘట్కేశ్వర్

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి)

హైదరాబాద్, జులై 18— హయత్‌నగర్ సమితిలోని ఘట్కేశ్వర్ హైదరాబాద్ జిల్లాలో నమూనా గ్రామంగా రూపొందింది.

ఆ గ్రామ ప్రజల సంక్షేమ కార్యకలాపాలలో బ్రూక్‌బాండ్ టీ కాఫీ సంస్థ ముమ్మరంగా పాల్గొన్నది.

ఆగ్రామం సర్పంచ్ శ్రీ జె. ఆంజనేయులు మొన్న పత్రికావిలేఖరులను అక్కడకు తీసుకువెళ్ళారు. అక్కడి హైస్కూల్ ప్రైమరి స్కూల్‌లో సుమారు 800 మంది విద్యార్థులు వున్నారు. జిల్లాలోని అట్టి పాఠశాలలో అదే పెద్దదని ఆయన చెప్పారు. సుమారు 396 మంది భూములు లేనివారికి నివేశనస్థలాలు ఇచ్చారు. బ్రూక్‌బాండ్ ప్యాక్టరీ ఇచ్చిన 26 వేల రూపాయల వితరణం రాష్ట్రప్రభుత్వం సహాయంగా ఇచ్చిన సుమారు 1,30,000 రూపాయల ఖర్చుతో ఆ గ్రామంలో నిర్మించిన ప్రసూతి ఆస్పత్రిలో 16 పడకలు వున్నాయి. 400 మంది గొర్రెల కాపరులకు 87,000 రూపాయల వరకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చింది

కొండాపూర్‌లో విజయవాడ అనే మీర కర్మకారులకి లభ్య ఎకరాల భూమివున్నది. దానికి పిలు సరఫరా చేసే దాని త్రవ్వడానికి కెనరా బ్యాంకు సహాయం అందజేసింది

మరొక చోట సత్తయ్య అనే రజకుడు వ్యవసాయానికి నీరు సరఫరా చేసే దాని త్రవ్వుకొనడానికి ఆయనకు సుమారు పదివేల రూపాయల ఋణం ఇవ్వడం జరిగింది.

ఆ గ్రామంలోని పీర్జాదిగుడాపద "కెనరా నగర్" అనే పేరున కొత్తగ్రామం ఏర్పడుతున్నది. ఆగ్రామంలో 28 మంది గృహీణులు. 115 ఎకరాలలో. ఏడు లక్షల రూపాయల సహాయంతో 28 కోళ్ళ పెంపకం

కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు అంకుర పూర్‌లోని ప్రజలకు కెనరా బ్యాంకు ఇచ్చిన ఋణాల పాయిదాలను పాడి సక్రమంగా చెల్లించినందుకు వారిని అభినందిస్తూ, బడుగు వీరరూపాయల ఖర్చుతో ఆగ్రామంలో ఒక పాఠశాల భవనాన్ని నిర్మించాలని అన్నారు

20 నపాక్ రాయబారి న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ జులై 18 — ఇండియాలో పాకిస్తాన్ రాయబారిగా నియమితులైన సయ్యద్ ఏమా హుస్సేన్ తన పదవిని స్వీకరించడానికి జులై 20 వతేదీన న్యూఢిల్లీ రాగలరని బాధిస్తున్నారు.

ఇండియా పాకిస్తాన్‌లు రాయబారుల స్థాయిలో దౌత్య సంబంధాలను పునరుద్ధరించుకోవాలని మే 14 వ తేదీన నిర్ణయించాయి. 1971 డిసెంబర్‌లో ఈ సంబంధాలు రద్దు అయ్యాయి.

జహీరాబాదు తాలూకాలో సూకలు స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి)

హైదరాబాద్, జులై 18 — జహీరాబాద్ తాలూకా కిష్టాపూర్ గ్రామంలో ఒక మోటారుకారులో కర్ణాటకరాష్ట్రానికి అక్రమంగా రవాణాచేస్తున్న ఏడుక్వింటాళ్ళ సూకలను పౌరసరఫరాల శాఖ కాపాడిగారు శ్రీ కె. రామకృష్ణ ఇటీవల స్వాధీనం చేసుకున్నారు

ఆదివారం ఉదయం మూడు బంట్లలో అక్రమంగా రవాణా చేస్తున్న సూకలను కూడా ఆయన స్వాధీనం చేసుకున్నారు.

డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణానికి తోడ్పాటు: ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి)

హైదరాబాద్, జులై 18— తాలూకా కేంద్రాలలోవున్న సమాచార శాఖ సినిమా ప్రొజెక్టర్ల ఆపరేటర్లు ఆ ప్రొజెక్టర్లపై నిందిన దుమ్ము దులపడానికి నా ప్రయత్నిస్తారా? అనేది అనుమానాస్పదమైన విషయమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విమర్శించారు.

నేటి ఉదయం ఇక్కడి సమాచార శాఖ అధికారుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, ముఖ్యమంత్రి పైవిధంగా అన్నారు

సినిమా నుంచి ప్రచార పాటలను, అందులోని తాలూకా స్థాయిలో వున్న 100 ప్రొజెక్టర్లను ప్రయోజనకరంగా వుపయోగించాలని ఆయన సలహా చెప్పారు.

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించి ప్రదర్శించాలని శ్రీ కె. లక్ష్మీనారాయణ ప్రొజెక్టరు లను గురించి డాక్యుమెంటరీలు చూపించాలని, వాటికి అవసరమైన ఎరికరాలు సమకూర్చగలమని ఆయన హామీఇచ్చారు

రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖల మంత్రి శ్రీ పీతల రంగారెడ్డి ప్రసంగిస్తూ. డాక్యుమెంటరీ చిత్రాలను కేంద్రం నుంచి పొందడం కాని లేక రాష్ట్రంలోనే చూపించాలని ఆయన అన్నారు.

సమాచార శాఖలోని రేడియో ఇంజనీరింగ్ విభాగం పాత్రను గురించి వివరించి శీఘ్రగతిన అవసరం వున్నదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ప్రొన్సిపల్ రేడియోలు లేని కాలంలో ఈ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం ప్రొన్సిపల్ రేడియోలు లభ

వాకాడు సంక్షిప్తవృత్తి కోర్సు

—శ్రీమతి సరోజినీవరదప్పన్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు జులై 18—కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీమతి సరోజినీ వరదప్పన్ వాకాడులోని విద్యా సంస్థలు హాస్టళ్ళు, వాటి వ్యవస్థాపకులు పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఉన్నత పాలనలో చక్కగా పనిచేస్తుండడం పట్ల హర్షం ప్రకటిస్తూ సంస్థల నిర్వాహకులు త్యాగిని ప్రస్తుతించారు.

వాకాడు విద్యా సంస్థల అభివృద్ధికి శ్రీ బాలకృష్ణారెడ్డి ఏస్వామ్య దృష్టితో చేసిన త్యాగాలు రాష్ట్రానికి కీర్తి, దేశానికి ప్రశాంతమైన ఉదాహరణగా నిలిచిపోగలవని ఆమె అన్నారు.

మొన్న సాయంత్రం వాకాడులోని విద్యా సంస్థల వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా జరిగిన సంస్థల విద్యార్థులు ఉపాధ్యాయుల సభలో శ్రీమతి సరోజినీ వరదప్పన్ ప్రసంగిస్తూ వార్షికోత్సవం సత్యుడు శ్రీ ఎన్ జనార్దనరెడ్డి (సంస్థల కరస్పాండెంటు) చేసిన సూచన గురించి ప్రస్తావించి, స్వచ్ఛంద సేవా సంస్థలు సమన్వయ సంకుచితంగా వ్యవహరించరాదని, ప్రభుత్వ విధానాల అమలుకు వాకాడు వద్దతులలో సంస్థలను ఆదర్శ ప్రాయంగా నడపడానికి ప్రయత్నం వాటిని సరిగా వినియోగించుకోవాలని అన్నారు.

శ్రీ బాల కృష్ణారెడ్డి ఈ సంస్థలను ప్రారంభించడంలోను, వాటిని అభివృద్ధి చేయడంలోను ఎదుర్కొన్న ఇబ్బందులు పెక్కు సమస్యలను పేర్కొని, వాటిని అధిగమించి ఈ ప్రాంతాలలో చేసారు దూర దృష్టి కలిగిన విద్యార్థి విద్యార్థులకు విద్యా కార్యక్రమాలల్పించడమే కాక సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి జీవనోపాధి కల్పించడం ద్వారా ఎనలేని సేవ చేశారని అన్నారు. సాంఘిక సంక్షేమం రంగంలో ఏదైనా విశిష్టమైన కృషి జరిగితే గుర్తించి తెలిసి ఇది కేవలం మానవతా దృష్టిలో కూడా పనిచేయాలని అన్నారు.

వాకాడులోని విద్యార్థినులకు వృత్తి శిక్షణ కేంద్రం మంజూరు చేయాలని శ్రీ జనార్దనరెడ్డి నేనిచ్చిన విజ్ఞప్తికి శ్రీ సరోజినీ వరదప్పన్ జవాబుచెబుతూ శ్రీ రెడ్డి కోరిన ప్రకారం ఇక్కడ అనుమతి శిక్షణా కేంద్ర నెలకొల్పవలసిన అవసరమున్నదని విషయాన్ని గమనించారని. ఇక్కడి 18-35 సంవత్సరాల మధ్య వయసు గల యువతులకోసం ఒక కంప్రెహెన్సివ్ కోర్సు మంజూరు చేయడం జరుగుతుందని ఆమె ప్రకటించారు.

కేంద్ర సాంఘిక సంక్షేమం గ్రాంట్లు కింద వాకాడులోని అనాథ శరణాలయానికి డిస్ట్రిబ్యూట్ గ్రాంట్లు కూడా మంజూరు చేయడం జరుగుతుందని శ్రీమతి సరోజినీ వరదప్పన్ తెలిపారు

శ్రీ జనార్దనరెడ్డి గురించి ఆమె ప్రస్తావించి శ్రీ రెడ్డి కొంత ఒక సంఘ సేవకుడుగా, ఆ తరువాతనే రాజకీయవాదిగాను వ్యవహరిస్తున్నారని అన్నారు.

తదనంతర సర్వశ్రీ ఎన్. జనార్దనరెడ్డి (ఎం పిల్) ఎన్. బాలకృష్ణారెడ్డి శ్రీమతి పి. వి. చెల్లాయమ్మ కృష్ణయ్య మాట్లాడారు. శ్రీమతి సరోజినీ వరదప్పన్ కు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

కొంత సూచనలు హెడ్మాస్టరు శ్రీ బి. డి. శివానంద అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీమతి సరోజినీ వరదప్పన్ వాకాడులోని వివిధ విద్యాసంస్థలను సందర్శించి హాస్టల్ అవరణలో ఒక మొక్కను నాటారు సభ అనంతరం నృత్యప్రదర్శన జరిగింది.

తొకలపల్లి మురుగు కాల్వనష్టంపై పోలీసుల దర్యాప్తు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం. జులై 18—తోకలపల్లి మురుగుకాలువ తూములు నష్టంపై పబ్లిక్ విభాగపు శాఖ చేసిన విచారణను నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రావులపాలెం గ్రామంలోని 600 ఎకరాల అదనపు భూమిని సాగులోనికి తీసుకురావడానికి గాను ఈ అనకట్టనిర్మాణం జరిగింది. ఎర్రపు భూములకు అధికంగా నీటిసరఫరా అవసరం మైనందున రైతులు ఈ అక్రమ చర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.

మహాచినిర్మూలన తోడ్పాటుకు తల్లిదండ్రులకు విజ్ఞప్తి

1969 నుంచి ఇంతవరకు మశూచి కేసులు లేవని మశూచి రోగిని తిలియజేసిన వారికి అరికాడులు వెయ్యి రూపాయలు బహుమానం ప్రకటించినట్లు స్థానిక మునిసిపల్ కమిషనర్ శ్రీ సి హెచ్. సత్యనారాయణసింగ్ తెలియ చేశారు. పిల్లలకు టీకాలు వేయించి మశూచివ్యాధి నిర్మూలనకు తోడ్పడవలసిందిగా ఆయన తల్లి తండ్రులకు విజ్ఞప్తి చేశారు.

బెల్లం వర్తకుల సంఘం ఆఫీసుకు ప్రారంభోత్సవం

కొత్తగా ఏర్పాటైన తాడేపల్లిగూడెం బెల్లం వర్తకుల సంఘ కార్యాలయానికి తాలూకా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీ తాతారావు ప్రారంభోత్సవం చేశారు.

జూదగాళ్ళకు వ్యభిచారులకు జరిమానా

పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ బి. ఎల్. ఎన్. మూర్తి పర్యవేక్షణలో పట్టణ పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ ఐ లక్ష్మీనారాయణ నివిధ ప్రాంతాలలో ఇటీవల దాడిచేసి జూదం ఆడే వారిని, వ్యభిచారులను అరెస్టు చేసి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ వి. నాగేశ్వరరావు ముందు హాజరుపర్చారు వ్యక్తికి పదిమంది నుంచి 15 రూపాయల వంతున 40 మందికి ఆయన జరిమానా విధించారు.

రామన్నగూడెంలో అనాథపిల్లల శరణాలయం

పోలవరం తాలూకా రామన్నగూడెంలోని ఏఐన్టీయూసీ సేవా సంఘం పది సంత్సరాల లోపు పిల్లలకు 30 మంది అనాథ శరణాలయం ప్రారంభించింది తమ పిల్లలను చేర్పించదలచినవారు అవసరమైన పత్రికితోనాహా కార్యదర్శి శ్రీ ఏఐన్టీయూసీ సేవా సంఘం రామన్నగూడెంతో సంప్రతించాలని శ్రీ సందా సూచించారు.

రాగిరేగె దొంగతనానికి ఆరునెలల కఠినశిక్ష

రాగిరేగె దొంగిలించినందుకు ఒక్కొక్కరికి ఆరునెలల వంతున స్థానిక సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ నాగేశ్వరరావు ముగ్గురికి కారాగార శిక్ష విధించారు.

అభ్యుదయ రచయితల సంఘం సమావేశం

కాకినాడ. జూన్ 18—కాకినాడ పట్టణ అభ్యుదయ రచయితల సంఘం అభ్యుదయ రచయితల సమావేశం ఇటీవల ఉదయం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రఖ్యాత అభ్యుదయ రచయిత శ్రీ బాలకవి రంగాచార్య కాకినాడ వచ్చిన సందర్భంగా సాహిత్య సభ జరిగింది.

అభ్యుదయ రచయితల సంఘాధ్యక్షులు శ్రీ ఎ. వి. ఎన్. వరసింహారావు ఈనాటి సాహిత్యం గురించి ప్రసంగించారు. కవులు ప్రచురణ వ్యాపారి శ్రీ అలా వెంట కవుల్యు మాటలు వచ్చారు

శ్రీ బాలకవి రంగాచార్య తమ ప్రసంగంలో అభ్యుదయం అనేదానికి అర్థంకూడా మారుతూవచ్చిందని ఆంధ్ర సాహిత్యంలో గురజాడ, కందుకూరి వంటి కవులు భవిష్యత్తును చూచినట్లుగా అభ్యుదయ కవులైనప్పటికీ అనాటి సంఘానికి నేటి సంఘానికి మార్పు వచ్చినప్పట్టికి అభ్యుదయ సాహిత్యంలోకూడా మార్పు వచ్చిందని అన్నాడు.

సభకు పి. ఆర్. గవర్నమెంటు కాలేజి ఆంధ్రశాఖాధిపతి ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీ పిల్లంట్రెడ్డి వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

శ్రీమతి డాక్టర్ పి. నిరంజనీదేవి మాట్లాడుతూ మహిళా ఆరిక పరిస్థితులు



రాయలసీమ ప్రణాళిక, అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ కె వి నరసప్ప కర్నూలు పట్టణంలో కేంద్ర సాంఘిక సంక్షేమ మండలివారి వృత్తి శిక్షణ కేంద్రాన్ని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి సరోజినీ వరదప్పన్ ప్రారంభించిన సందర్భంలో ఉపన్యసిస్తున్నప్పుడు తీసిన చిత్రం

ప్రకాశం జిల్లాలో చిన్న రైతుల అభ్యున్నతికై 195 లక్షలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు జులై 18—కేంద్ర క్షేత్ర ప్రచారశాఖ జిల్లా పౌర సంబంధాల శాఖల సంయుక్త ఆధ్వర్యాన మొన్న సాయంత్రం ఇక్కడ ఏ.ఎస్.ఆర్ కళాశాలలో కొత్త ఆర్థిక కార్యక్రమం, దాని పురోగతి గురించి జరిగిన సెమినార్‌లో ఎస్. ఎస్ డి. ఏ. ప్రాజెక్టు అడ్మిని స్ట్రేటర్ శ్రీ డి సీతారామమూర్తి మాట్లాడుతూ సమాజంలోని సన్నకారు రైతులు తదితర దుర్బల వర్గాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే ఉద్దేశంతో దేశంలో 72 సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ పథకాలను ప్రవేశపెట్టారన్నారు ఆంధ్రప్రదేశ్‌లో ఏడు సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీలు రంగంలో వున్నాయని ఆయన తెలిపారు.

ఈ జిల్లాలో ఈ పథకం కింద మెట్ట వ్యవసాయ క్షేత్రాలు మైనర్ ఇరిగేషన్ అభివృద్ధికి అడవిపల్లి పెంపకానికి, పశు సంవర్ధక కార్యక్రమాల అమలుకు, 195 లక్షల రూపాయల మొత్తాన్ని వెచ్చించడం జరుగుతుందని శ్రీ సీతారామమూర్తి చెప్పారు రైతులు తమ స్వీయ అభ్యున్నతికై ఈ ప్రాజెక్టును సరిగా వినియోగించుకోవాలని పౌరుల కోరారు.

సిండికేట్ బ్యాంకు మేనేజరు శ్రీ ఉపాధ్యాయ ప్రసంగిస్తూ దేశంలోని వివిధ బ్యాంకులు రైతులకు ఇంతవరకు 627 కోట్ల పలబై లక్షల రూపాయల మొత్తాన్ని వసూలు చేసినట్టు తెలిపారు

ప్రకాశం జిల్లా మహిళా సంక్షేమం శాఖాధికారిణి శ్రీమతి ఎ సరోజినీదేవి మాట్లాడుతూ మహిళా ఆరిక పరిస్థితులు మెరుగుపరచడానికి 46 పథకాలను ప్రవేశపెట్టినట్టు తెలియ చేశారు కిరాణాదుకాణాలు ప్రారంభించడానికి పాడి పశువులు కొనుక్కొనడానికి ఆసక్తి వున్నవారు తమను కలుసుకోవచ్చునని ఆమె చెప్పారు.

ఎస్ సీ సర్వీసు కో ఆపరేటివ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వి నారకమూరి మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారికి నిధులు 18 లక్షలు సమీకరించారని కడచిన రెండు సంవత్సరాలలో షెడ్యూలు కులాల వారికి ఆదుకుంటిలరూపాయలను ఆయా కార్పొరేషన్లద్వారా ఇస్తారని అన్నారు.

డాక్టర్ వారా రామనాథశాస్త్రి (రెక్టర్) కూడా ప్రసంగించారు

తొలుత క్షేత్రప్రచార శాఖాధికారి శ్రీ ఎ రామకృష్ణారావు తమ స్వాగతోపన్యాసం 20 అంశాల ఆర్థిక కార్యక్రమం లక్ష్యాలు ఆశయాల గురించి సంక్షిప్తంగా వివరించారు

సెమినార్ సందర్భంగా కాలేజి విద్యార్థుల కోసం నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి ప్రకాశం జిల్లా కలెక్టరు శ్రీ కె. స్వామినాథన్ బహుమతి ప్రదానం చేశారు అని సెంట్రల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ పి. ఎస్ ఎస్ మూర్తి వందన సమర్పణ చేశారు అనంతరం ఫిలిమ్ ప్రదర్శనం జరిగింది సెమినార్ సందర్భంగా 20 అ. శాల ఆర్థిక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేశారు

వైరాగ్రామం దుకాణంలో 25 వేల ఆస్తిఅ హరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మధిర జులై 18 — మధిరతాలూకా వైరా గ్రామంలోని మిద్దెపట్టి వెంకయ్యకు బట్టలదుకాణంలో మొన్న రాత్రి దొంగిలు పడి ఇనుపపెట్టెలో వున్న 21 500 రూపాయల నగదు సుమారు వాటుగువేల రూపాయల బరిదు చేసే బంగారం నెక్లెసులను అపహరించారు.

దుకాణం వెనుకభాగంలోని తలుపులను వగులగొట్టి వారు అందులో ప్రవేశించారు.

మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వరసింహారావు ప్యూనేషణలో వైరా సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ పి రామస్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ సందర్భంలో ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు

ఇంత పెద్దఎత్తున దొంగతనం జరగడం ఇదే మొదటిసారి

తూర్పుగోదావరి విస్తరణాధికారుల సంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని. జులై 18—తూర్పుగోదావరిజిల్లా పంచాయతి విస్తరణాధికారుల సమావేశం ఇటీవల జిల్లా పంచాయతీ ఆఫీసులో జరిగినది

పంచాయతీరాజ్ రాష్ట్రసంఘం నుంచి విడిపోయి ప్రత్యేక సంఘంగా ఏర్పడడానికి వారు ఏకగ్రీవంగాఅంగీకరించారు ఈక్రింది సభ్యులతో తల్లా పంచాయతీ విస్తరణాధికారుల సంఘం ఏర్పడినది.

శ్రీ డి శ్రీరాములు అధ్యక్షులు. శ్రీ జి. రామమూర్తి ఉపాధ్యక్షులు, శ్రీ అల్లూరి లక్ష్మీపతిరాజు కార్యదర్శి శ్రీ కె నాగేశ్వరరావు సంయుక్త కార్యదర్శి అమలాపురం పంచాయతీల విస్తరణాధికారి కోశాధికారి.

పేద ప్రజలకు బంగారుపాలెం స్టేట్ బ్యాంకి చేస్తున్న సేవ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి జులై 18—చిత్తూరు జిల్లా బంగారుపాలెం గ్రామంలోని స్టేట్ బ్యాంకి బ్రాంచి 'బి' గ్రేడ్ బ్యాంకి అయినప్పటికి బలహీనవర్గాల ప్రజలకు సహాయంచేసే విషయంలో ఎంతో విశిష్టమైన సేవచేసింది.

బంగారుపాలెం తాలూకాలోని ఇరవై గ్రామాలను ఈ బ్యాంకి దత్తతచేసుకుని, సన్నకారు రైతులు, వడ్రంగి పనివారు పాల అమ్మకందారులు కుమ్మరులు, దర్జీలు చిన్నతరహా వ్యాపారులు. తదితరులకు నాలుగు శాతం స్వల్పవడ్డీకి ఋణాలు అందజేసింది.

ఆయా పథకాలను అనుసరించి పంద రూపాయల నుంచి 2500 రూపాయల వరకు ఋణాలను బ్యాంకి మంజూరు చేసింది.

24 మందికి ఇల్లీరకం అవుల కొనుగోలుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని బ్యాంకి అందచేసింది.

మహిళా ఆర్థిక సహాయసంస్థల ద్వారా పెద్ద సంఖ్యలో ఋణాలను బ్యాంకి అందజేసింది

హరిజన అభివృద్ధి సంస్థ సభ్యులు 304 మందికి 1 36.000 రూపాయలు. పేమక బదిలీ తిరగతుల ప్రజల సంక్షేమ సంస్థ సభ్యులు 156 మందికి 1.18 000 రూపాయల మేరకు ఋణాలను బ్యాంకి అందజేసింది.

బలహీనవర్గాల ప్రజలకు ఆర్థిక సహాయ కల్పనలో బ్రాంచి మేనేజర్ శ్రీ సుబ్బారెడ్డి ఎంతో శ్రద్ధవహించారు.

అయితే తీసుకున్న ఋణాలను ఎవరో కొద్దిమంది తప్ప మిగిలినవారు సక్రమంగా చెల్లించడంలేదని అందువల్ల ఇతోధికంగా సహాయం చేయడానికి అటంకం కలుగుతున్నదని శ్రీ సుబ్బారెడ్డి విచారం వ్యక్తం చేశారు.

మారుమూల గ్రామం రాగిమాను పెంటను త్వరలో దత్తత చేసుకొనే సన్నాహాలు ఆయన తెలియజేశారు.

నెహ్రూ గిరిజన కాలనీ ప్రారంభోత్సవం

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం తాలూకా నంతవేలూరు గ్రామంలో నెహ్రూ గిరిజన కాలనీకి డి.సి.సి సభ్యుడు శ్రీ ఆర్. రామచంద్రరాజు ప్రారంభోత్సవం చేశారు.

గ్రామ సర్పంచ్ శ్రీ పి. రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీకాళహస్తి సమితి స్కూళ్ళ ఇన్స్పెక్టరుకు సన్మానం

శ్రీకాళహస్తి సమితి పాఠశాలల డిప్యూటి ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. హనుమంతరావు ఐదవ పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా. ఏర్పేడు సెంటర్ ఉపాధ్యాయుల సంఘం ఆయనను ఇటీవల సన్మానించింది.

సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ పి. లక్ష్మయ్య అధ్యక్షత వహించారు.

సెంటర్ సెక్రటరి శ్రీ వి. మునుస్వామి స్వాగతం చెప్పారు.

విద్యా విస్తరణాధికారి. పాఠశాలల డిప్యూటి ఇన్స్పెక్టర్‌గా 13 సంవత్సరాలు విశిష్టంగా సేవ చేసిన శ్రీ హనుమంతరావును ప్రశంసిస్తూ. ఉపాధ్యాయులు శ్రీ చెంగల్రాయలు శ్రీ దామోదరం జ్ఞానయ్య విద్యాలు చదివారు

ఆ రోజు సాయంత్రం శ్రీకాళహస్తిలో మూతి కానవసత్యుడు శ్రీ కె జి సుబ్బారామిరెడ్డి అధ్యక్షతన శ్రీకాళహస్తి సెంటర్ ఉపాధ్యాయ సంఘం శ్రీ హనుమంతరావును సన్మానించింది.

శ్రీయుతులు పి. లక్ష్మయ్య, రామారావు పిహెచ్. నరసయ్య యం నరసింహారెడ్డి యం రాధాపతిపిళ్ళై ప్రభృతులు విద్యారంగానికి శ్రీ హనుమంతరావు చేసిన సేవలను గురించి ప్రస్తుతించారు.

శ్రీ బి. సీతారామారావు వందన సమర్పణ చేశారు.

పేదవారికి మంజూరు చేసిన భూములను సాగుచేయని స్థితి

మంత్రి శ్రీ మహేంద్రనాథ్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు జులై 18 — రాష్ట్రంలో దూమిరెని సేవారికి 23 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేయడం జరిగిందని, అయితే వ్యవసాయం చెయ్యబడుతుంటే లేక పోవడం తదితర ఆర్థికపరమైనఇబ్బందుల వల్ల అటూములలో వ్యవసాయం జరగడం లేదని హార్టికల్చర్ శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ చెప్పారన్నారు

శ్రీ మహేంద్రనాథ్ ఉదయగిరి తాలూకాలోని బసినేనిపల్లి వద్ద సహకార గిడంగుల నిర్మాణానికి ఇటీవల ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో పై విధంగా అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ పి అప్పలరాజు ప్రసంగిస్తూ పుర్రిపూడివాగు మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టు వచ్చే రెండు వెంలోపుగా పనిచేయడం ప్రారంభించగలదని అన్నారు.

శాసనసభ్యుడు శ్రీ పి. చెంచురామయ్య ప్రసంగించారు.

గ్రామ సర్పంచ్ శ్రీ పి సీతారెడ్డి

పల్లెలు - బస్తీలు

కొత్తపేట

ఇటీవల తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆర్యవైశ్య యువజన సంఘం ప్రథమ వార్షికోత్సవం జరిగినది. యువజన సంఘం ప్రత్యేక సభ జరిపి ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులు శ్రీ కంటాల వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు: శ్రీ తమ్మన సూర్యప్రకాశరావు. కార్యదర్శి శ్రీ సుబ్బాపల్లి సూర్యనారాయణమూర్తి. ఉప కార్యదర్శి: శ్రీ బొప్పర్లి కృష్ణారావు కోశాధికారి: శ్రీ బొడ్డు సత్యనారాయణ మూర్తి చీఫ్‌విప్ శ్రీ కొత్త సూదన రాముడు.

కొయ్యలగూడెం

పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం మేజరు పంచాయతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి వెంకటేశ్వరరావు అదనపుకొనుకు బదిలీ అయిన సందర్భంగా మొన్న స్థానిక అభ్యుదయ సేవాసమితి కార్యాలయంలో వి. డి ఓ శ్రీ పి రంగయ్యనాయుడు అధ్యక్షతన ఆయనకు వీడ్కోలు సభ జరిపారు పంచాయతి సర్పంచ్ శ్రీ మేకల గోపాలరావు సభను ప్రారంభించారు. జార్జరు తానికి వెంకటరత్నం. శ్రీ అనపెద్ది శేషయ్యశర్మ శ్రీ వెంకటేశ్వరరావు మాట్లాడారు.

రావులపాలెం

ఇటీవల తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం ఎస్. వి. ఎస్. పరిషత్తు హైస్కూలులో ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. వి. రమణ అధ్యక్షతన సభ జరిగినది. బదిలీ అయి వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు శ్రీ బతుకిపాటి రామచంద్రుడు. సర్వశ్రీ ఎ సత్యనారాయణ. వి. మందేశ్వరావు టి. సుబ్బారావు పి. సత్యనారాయణరాజు. అన్యం శ్రీరాములు. ఎస్ విశ్వేశ్వరరావు మాదుగుల సుబ్బారావు ఎ సూర్యప్రకాశం కె. వి. సూర్యనారాయణరాజు వి సూర్యనారాయణరాజు శ్రీమతి ఎల్. ఎస్. శాస్త్రి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు. పాత విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

వేములవాడ

శాసన సభ్యులు. సిరిపల్లి విద్యుచ్ఛక్తి సహకార సంఘం చెయిర్మన్ శ్రీ కె. నరసింగరావు ఇటీవల సిరిపల్లి తాలూకా పెంటాపురంలో వయోజన వాచకాలకు ప్రాంరంభోత్సవం చేశారు సిరిసిల్ల సమితి మాజీ ప్రెసిడెంట్ శ్రీ వి వెంకటరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు

శ్రీయుతులు సి హెచ్. రాజలింగం. కొండాకంటర్ జె రాములు జి.భూమయ్య వి రామచారి సభలో ప్రసంగించారు. శ్రీ ఎ రామచంద్రం వందన సమర్పణం చేశారు

శ్రీకాకుళంజిల్లా వార్తలు

గిరిజనప్రాంతంలో ప్లానింగ్‌కమిషన్ ఆఫీసర్ పర్యటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం. జులై 18— ప్రణాళికా సంఘం సీనియర్ రిసెర్చ్ ఆఫీసర్ కుమారి అల్వా గిరిజనుల ఆర్థిక పరిస్థితులను పరిశీలించడానికి గుమ్మ లక్ష్మీపురం గిరిజన ప్రాంతాన్ని సందర్శించారు ఆమె గిరిజన ప్రజలలో వారి సమన్వయ అభివృద్ధి పథకాలను గురించి చర్చలు జరిపారు. గిరిజనుల అభివృద్ధి ఏజెన్సీ రెసిడెన్షియల్ అధికారులతో గిరిజనుల అభ్యున్నతికోసం చేపట్టిన ప్రాజెక్టుల గురించి చర్చించారు. గిరిజనుల అభివృద్ధి ఏజెన్సీ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ సుబ్రహ్మణ్యం పార్వతీపురం తహసీల్దారు శ్రీ పి. రామస్వామి ఆమె బృందం వెంట వున్నారు.

మేలిరకపు పశువుల పంపిణీ

నరసన్నపేటలోని గొర్రయ్యపాలెం, మజగాం, దేవదికంబకయ, నడగాం గ్రామాల ప్రజలకు పశువుల పెంపకం కేంద్రాల ఏర్పాటుకై 50 శాతం సబ్సిడీపై 1800 రూపాయలు విలువచేసే మేలిరకపు పశువులను పంపిణీచేశారు.

సమితి బి.డి.ఓ. శ్రీ పి.విశ్వేశ్వరరామరాజు ఈ పశువులను పంపిణీచేశారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎ జబ్బార్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

కోటబొమ్మాళి సమితి రైతులకు ఋణాలు

కోటబొమ్మాళి సమితి ప్రాంతంలోని రైతులకు 281 ఇరిగేషన్ బావుల త్రవ్వకానికై 10 00, 120రూపాయల మొత్తాన్ని పంపిణీ చేశారు

మంజూరయిన 281 బావులలో 114 బావుల త్రవ్వకం పూర్తయింది. మిగతా బావుల త్రవ్వకం జరుగుతున్నది. శ్రీకాకుళం సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ మంజూరుచేసిన ఈ పథకం అనుసరించి భూమి తనఖా బ్యాంకి ఇతర ఏజెన్సీ సంస్థల ఆరిక సహాయం చేశాయి. 33 1/3 శాతం మొత్తాన్ని సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ భరిస్తున్నది

ఈ పథకం అమలు పూర్తి అయిన తరువాత 500 ఎకరాలకు నీటి వసతి లభిస్తుంది. దీనితో సన్నకారురైతులు రివీ ఎండల కాలంలో మిర్చి వేరుశనగ వంటి వాణిజ్య పంటలు పండించడానికి వీలు కలుగుతుంది.

రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారుల బృందం

రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారుల బృందం సభ్యులు సర్వశ్రీ టి. సత్యనారాయణ (ఆఫీసర్ ఇన్‌చార్జి— విశాఖపట్నం) పి పి పరూర్ ఇంజినీర్. హైదరాబాదు) ఎం ఎర్రంనాయుడు (వీల్డ్ ఆఫీసర్) శ్రీకాకుళం జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి అందుబాటులో వున్న వనరులు అవకాశాలు గురించి పరిశీలించడానికి ఈ నెల 1 2 తేదీలలో జిల్లాలో అభివృద్ధి ఉద్యమాన్ని నిర్వహించారు ఈ బృందం సభ్యులు వివిధ పథకాలను పరిశీలించారు.

శ్రీకాకుళం పేరుశనగ విత్తనాల పరిస్థితి

శ్రీకాకుళంలోని వ్యవసాయ కార్యాలయ డిప్యూటి డైరెక్టరు శ్రీ ఎస్. వి. సత్యనారాయణ ఇక్కడి స్థానిక పేరుశనగ విత్తనాల పరిస్థితి తీసికట్టుగా వున్నదని ఈవిత్తనంతో వేసే పంట ఎంత దిగుబడి కూడా క్షీణదశకు వచ్చినదన్నారు.

పేరుశనగ వైత్తు చేసే రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమన్వయగురించి ఆయన ప్రస్తావించి వాటిని కొంగిపరచడానికి రైతులకు సూచనలు చర్యలు. వాటి పరిణామం వివరించారు

షెడ్యూల్డు కులాల సేవా సహకార సంస్థ కృషి

శ్రీకాకుళం జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకారసంస్థ జిల్లాలోని 56ప్రభుత్వ వాంపిక సంక్షేమ హాస్టళ్ళలోని 2,527 మంది విద్యార్థులకు ఈవిద్యాసంవత్సరంలో అవసరమయ్యే ఆహార పదార్థాలను సరఫరా చేసే బాధ్యతను స్వీకరించినట్టు సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ డి. రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమం నిర్వహణకు 33 శాతం రూపాయల మొత్తం ఖర్చు కానుందని ఆయన పేర్కొన్నారు. ఈ హాస్టళ్ళలోని విద్యార్థులలో పెనుకబడిన తరగతుల కులాలకు చెందిన వున్నారన్నారు.

హాస్టళ్ళ వార్డెన్లు మాత్రమే కాకుండా కావలసిన ఆహార వస్తువులను మార్కెట్టులో బరీదు చేయడం ఖర్చుతో అని ఆయన చెప్పారు.

ఈ హాస్టళ్ళ నిర్వహణలో కొత్త మార్పులు తీసుకొని రావాలన్న ఉద్దేశ్యంతో శ్రీకాకుళం కిలెక్టరు కొన్నిసూచనలు జారీ చేసినట్టు శ్రీరామయ్య తెలియజేశారు అంటే గురించి వివరించారు

బాపట్ల

గుంటూరు జిల్లా బాపట్ల మునిసిపల్ ఆఫీసు ప్రభుత్వం హాస్టిలర్ వారికియ్యబడ్డ ఆధ్యాత్మిక మొన్న మహిళాధ్యక్షురాలి ప్రథమ వార్షికోత్సవం జరిగినది. సభకు డాక్టరు వై కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

సెలవుల్లో హిల్ స్టేషన్‌కు వెళ్ళేందుకయే
ఆ ఖర్చుతో హాయిగా ఇలాంటి విదేశంలో గడపండి

మోరిషస్.

ఇప్పుడు సెలవుల్లో సరదాగా విదేశాలకు వెళ్ళడం యింతకు పూర్వంకన్న ఎంతో తేలిక, చౌక, అందుకయే ఖర్చు భారత దేశంలోని మంచి హిల్ స్టేషన్‌కు వెళ్ళాలంటే ఖర్చుకన్న తక్కువ కూడా.
మీరు కలలుకనే సెలవుల సరదాలు పెద్ద పెద్ద పూలతో, అందమైన జలపాతాలతో, చల్లదనంతో ఓ సరదా అనిపించే వాతావరణంతో
మురిపించే స్వర్గధామం లాంటిద్వీపం మోరిషస్.
ఇక్కడ మీరు ప్రపంచంలోని అందమైన బీచ్‌లు చూడవచ్చు. అక్కడ సర్ఫింగ్-బాత్ చెయ్యవచ్చు సరదాగా ఈతలు కొట్టవచ్చు. చల్లని సుందరీమణుల అందాలను తిలకించవచ్చును.
సాయంత్రం షాపింగ్ చెయ్యండి. సాయంత్రం కేసినోలో గడిపేయండి. మీకు బయట తిరగాలంటే సరదా అయితే సముద్రంపై షికారు చెయ్యొచ్చు. నీటిపై స్కీయింగ్ చేయవచ్చు. గోల్ఫ్ ఆడవచ్చు. ప్రపంచంలో పెద్దదైన బ్లూ మార్లిన్ లాంటి చేపలను పట్టవచ్చు.
మీరు సంవత్సరంలో సెలవులను గడిపేందుకు పన్నుకూడే రోజులను బట్టి, గుర్రపు పందేలకు వెళ్ళవచ్చు.
లోటులకు డైవింగ్ చేయవచ్చు.
లోటులు వ్య

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు అండ్ మునిసిపల్ ఇంజనీరింగు డిపార్టుమెంటు
తూర్పు సర్కిల్, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు

1. ఈ దిగువ పనులకు ఎల్. ఎస్. కాంట్రాక్టుమీద వేరు వేరు పిలు పెండరు మూసిన తరగతి ఆపైన తరగతులలో పనిచేయు కాంట్రాక్టర్ల వద్దనుండి 1వుండి 3 వ పనికినీ మరియు ఒకటి రెండు తరగతులలో పనిచేయుకాంట్రాక్టర్లనుండి 4 వ పనికినీ సూపరింటెండింగు ఇంజనీరు (పబ్లిక్ హెల్తు)తూర్పు సర్కిల్, అనంతపేట 3వ లైను గుంటూరు -522002 వారిచే ఈ దిగువ సూచించిన తేదీలలో పాయింత్రం 3 గం॥ వరకు తీసుకొని, అదేరోజున 3/30 గం॥ లకు తెరువబడును

పని పేరు	కాంట్రాక్టు నెంబరు	టెండరు పెట్టుటకు అర్హత కలిగిన కాంట్రాక్టు తరగతి	రూపాయల్లో డబ్బు		టెండరు షెడ్యూలు అమ్ముట ప్రారంభపు తేదీ	పని పూర్తి చేయు కాలము	టెండరు అమ్మకము ఆపివేయు తేదీ	టెండరు షెడ్యూలు కొనుటకు చివరి తేదీ	టెండరు షెడ్యూలు ఇచ్చుటకు చివరి తేదీ
			బ్యాంకు గ్యారంటీ రూపములో						
(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)
విజయవాడ మంచినీటి ఇంప్రూవ్‌మెంట్సు ఎతకము - 16 ఎం జి డి. (72 74 ఎం ఎల్ డి) పరిమాణము 36 అంగుళ (500 ఎం.ఎం) వ్యాసము గల ప్రిస్ట్రెస్డు కాంక్రీటు పైపులతో పంపింగు లైను వేయుటకు పైపులు తయారు చేయుట మరియు లెయింగు జాయింటింగు మరియు పెస్టు చేయుట మరియు వాటిని లోడు చేయుటకు తగిన మట్టి పని తిరిగి గోతులు పూడ్చుట మరియు వాల్వులు అవసరమగునోట్ల బిగించుట మొదలగు పని పూర్తి చేయుట.	నెం. 1	డి.	డి.	డి.	8 నెలలు	10-8-76	10-8-76	8-9-76
విజయవాడ మంచినీటి ఇంప్రూవ్‌మెంట్సు ఎతకము-16 ఎం జి డి. (72 74 ఎం ఎల్. డి.) పరిమాణము 18 అంగు (450 ఎం.ఎం) వ్యాసము గల ఐ "కాస్టు ఎర్ ఎన్ ఎస్/ఎస్. పైపులు గల పైపులతో పంపింగు లైను వేయుటకు గాను పైపులు తయారుచేయుట లెయింగు జాయింటింగు మరియు పెస్టు చేయుట మరియు వాటిని లోడు చేయుటకు తగిన మట్టి పని తిరిగి గోతులు పూడ్చుట మరియు వాల్వులు అవసరమగునోట్ల బిగించుట మొదలగు పని పూర్తి చేయుట.	నెం. 2	డి.	డి.	డి.	6 నెలలు	10-8-76	10-8-76	8-9-76
విజయవాడ మంచినీటి ఇంప్రూవ్‌మెంట్సు ఎతకము 16 ఎం జి. డి. (72 74 ఎం ఎల్ డి) పరిమాణము సుమారు 130 అడుగుల (39.624 మీటర్లు) పొడుగుగాను పేరలల్ అవరేషనులో 16 ఎం జి డి (72 74 ఎం ఎల్. డి) డ్యూటీగాను మరియు సింగిల్ అవరేషనులో సుమారు 8 ఎం. జి డి. (36 37 ఎం ఎల్ డి) డ్యూటీకు గాను ఒక్కొక్కటి 260 బి. హెచ్. పి గల 2 యూనిట్లకు కియరు వాటరు సప్లయి చేయు ఎంపు సెట్లు ఎక్విప్‌మెంట్ వక్షను డెలివరీ పైపు కవ్వపులతో సహా సప్లయి చేయుట ఎంప్రహౌసు షెడు అమర్చుట పెయింటు చేయుట మొదలగు పని పూర్తి చేయుట.	నెం. 3	రూ. 1875/-	రూ. 1 250/-	రూ. 37/-	6 నెలలు	10-8-76	10-8-76	8-9-76
విజయవాడ మంచినీటి ఇంప్రూవ్‌మెంట్సు ఎతకము 16 ఎం. జి. డి (72 74 ఎం ఎల్ డి) పరిమాణము 6241 జి. పి ఎం (28371 84 ఎల్. పి. ఎం) డ్యూటీకగాను మరియు 55 అడుగుల (16.764 మీటర్లు) సుమారు హెడ్డుకుగాను ఒక్కొక్కటి సుమారు 270 హెచ్ పి. గల యూనిట్లు తయారుచేయు సప్లయి చేయు వంపెనెట్ వేస్టు మెంటు, వక్షను డెలివరీ పైపు కవ్వపులతో సహా సప్లయి చేయుట ఎంప్రహౌసువద్ద అమర్చుట. పెయింటు మొదలగు ఎలక్ట్రికల్ పని పూర్తి చేయుట	నెం. 4	రూ. 6 300/-	రూ. 4 200/-	రూ. 38/-	సమయానికి	10-8-76	10-8-76	4-9-76

2. టెండరు డాక్యుమెంటు దరఖాస్తుల మీద పూర్తి. టెండరింగు ఇంజనీరు (పబ్లిక్ హెల్త్) తూర్పు సర్కిల్ అరండల్ పేట శివ లైను గుంటూరు-522002 వారి నుండి కొనవచ్చును షెడ్యూలు ఖరీదు పైనుపేర్కొనిన ప్రకారము (తిరిగి యివ్వబడదు) ఏ పబ్లిక్ వర్కు స్టేటుబ్యాంకు రిజర్వు బ్యాంకులలోనైనా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్) విజయవాడ 082 పబ్లిక్ హెల్తు కాంప్లెక్సు మరియు వాటరు సప్లయి అండ్ రిసర్చ్ లేక ప్రకారము డి డి లేక పోస్టల్ ఆర్డరు దరఖాస్తుతో జతపరచి సంపాదించవలెను మరియు చెల్లించబడిన డిపాజిటు వెంటనే తిరిగి యివ్వబడును

3. టెండరు డాక్యుమెంట్ల పోస్టువ్వారా పంపబడును దాని కారణముచేగాని తదితర ఆలస్యములకు లేదా డాక్యుమెంట్లు దరఖాస్తు దారులకు సకాలములో చేరకపోయినందులకు డిపార్టుమెంటు బాధ్యత వహించదు అందువల్ల టెండరు పెట్టదలచిన వారు తమ దరఖాస్తులను తగినంత ముందుగా పంపవలెను

4. టెండరు డిపాజిటు మొత్తము దరఖాస్తు సమర్పించిన నిశ్చిత పారము లోనే ఆ పూ పనులకు విడివిడిగా దాఖలుచేయవలయును వాటిని వీలువే పక్షములోనే పని కవరు పైన పని పేరు టెండరు తెరుచుతేదీ తెలుపుచు "టెండరు" అని వ్రాసి పంపవలయును. మంచి యోగ్యత చెక్కులు దరావత్తు సొమ్ము కింద అంగీకరింపబడవు దరావత్తు సొమ్ము క్రెడిట్ నోటు యాసముగాని లేక డిమాండు డ్రాఫ్టు రూపములోగాని ఏ మర్యాదరించిన రీతిన మరియు డిపెస్టు టెండరు నోటీసులో చెప్పబడిన విధముగా చెల్లించి పంపు టెండరుకు జతపరచవలయును

4 బి) దరావత్తు సొమ్ము ఏ యోక్క షెడ్యూలు బ్యాంకుచేనైన ఇవ్వబడిన బ్యాంకు గ్యారంటీ రూపములో పై నదహరించిన మొత్తమునకు ఎగ్రిమెంటు సంతకము చేయు సమయములో దాఖలు పరచవలసియుండును

5. ఎక్కడయితే దరావత్తు సొమ్ములో భాగంగా షెడ్యూలు బ్యాంకుల నుండి బ్యాంకు గ్యారంటీ రూపములో ఇవ్వవలయునో అట్టి బ్యాంకు గ్యారంటీలు టెండరు తెరుచు తేదీకు డి కనీసము ఆరు నెలలవరకు అనుటలో నుండవలెను మరియు దానిని ఎప్పుడు మొత్తము కాలమువరకును మరియు మొత్తము దరావత్తు సొమ్ము తిరిగి ఇచ్చునంతవరకు తిరిగి రెన్యువల్ చేయుచు వలెను

6. డిపెస్టు టెండరు నోటీసులో నిర్ణయించబడిన తప్పనిసరిగా తప్పనిసరిగా ఎలా చేయుటకుగాను పైనుపేర్కొనిన దరావత్తు సొమ్ముగాక (1%) (మొత్తము పని విలువమీద) అదనపు దరావత్తు సొమ్ము క్రింద నిర్ణయించబడిన టెండరుదారి, వదువ బిల్లుల నుండి మినహాయింపు చేయబడును.

7. టెండరు షెడ్యూలు దరఖాస్తు పాటలు చేయుటకు ఆ దరఖాస్తు పెంట పెట్టు నోటీసులోని మొదటి నిబంధనలో నదహరించిన ప్రకారము దరఖాస్తుదారు కాంట్రాక్టుగా గవర్నమెంటు వారి జి ఓ ఎం. ఎస్ నెం 1077 పి డబ్ల్యు డి. తి 10-7-67 తేదీ ప్రకారము ఏ జాబితాలో రిజిస్టరు అయినది ఆ ఆర్డరు సకల ఎతిని జతపరచి పంపవలెను ఆటు పంపకపోతే దరఖాస్తు కొరకు అర్హుడుగా ఇంటిమేషనుగా తెలియచేయబడుచున్నము పైనుదహరించిన ప్రకారము షెడ్యూలు కిమ్మత్తుకగాను చెల్లించు సొమ్ము అంగీ ఇవ్వబడదు

8. ఏ టెండరుగాని పై నదహరించిన 4 మ 6 మరియు 7 పేరాలలోని నిబంధనలకు లోబడని ఎడల తిరస్కరించబడును.

9. ఏ టెండరుగాని అన్ని టెండరుగాని రిజర్వుచేయుటకు టెండరు కాలంగా గాని పూర్తిగా గాని అంగీకరించుటకు గుంటూరు పబ్లిక్ హెల్తు సూపరింటెండింగ్ ఇంజనీరు వారికి పూర్తి హక్కు కలదు.

(సం) వి ప్రేమానంద్
సూపరింటెండింగ్ ఇంజనీరు
పబ్లిక్ హెల్తు తూర్పు సర్కిల్
గుంటూరు — 522002.

1180/Advt/76/14 7-76

మాంట్రియల్‌లో ఒలింపిక్ పోటీలు ప్రారంభం

మాంట్రియల్ జులై 18 — ఇంగ్లండ్ రాణి ఎలిజబెత్-II విన్న ఇక్కడ 73 వేల మంది ప్రేక్షకుల సమక్షంలో 21వ ఒలింపిక్ ఆటల పోటీలకు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఏడు వేలమంది క్రీడాకారులు పాల్గొన్న ఈ ఉత్సవాన్ని ప్రపంచం నలుమూలల నుండి కోట్లాది మంది ప్రజలు టెలివిజన్ ద్వారా తిలకించారు

"ఆధునిక శకంలో 21వ ఒలింపియాడ్ ఉత్సవాన్ని జరుపుకుంటున్న మాంట్రియల్ ఆటల పోటీలు ప్రారంభమైనట్లు నేను ప్రకటిస్తున్నాను" అని ప్రారంభోత్సవ సమయంలో ఎలిజబెత్ రాణి అన్నారు.

ఆధునిక ఒలింపిక్ శకంలో 80వ సంవత్సరానికి ప్రతీకగా ప్రారంభోత్సవం సంవత్సరంగా 80 బాకాలు ఊదారు 80 మంది బాలికలు క్రీడాకారుల వెంట స్టేడియం లోపలికి వచ్చి 80 అంకె రూపంలో నిలుచున్నారు

రాణి అమె భర్త ప్రిన్స్ ఫిలిప్ ఆళీసు లైన వేరొక మూడునుంచి క్రీడాకారుల ప్రదర్శన రెండు గంటలసేపు సాగుతూ పోయింది / ఎలిజబెత్ రాణి కేవలం 15 మాటలు మాత్రమే ఇంగ్లీషు భాషలో మాట్లాడి తమ ప్రసంగాన్ని ముగించారు

రాణి ప్రిన్స్ ఫిలిప్ కచ్చితంగా మూడుగంటలకు స్టేడియంలో ప్రవేశించగానే కెనడా జాతీయ గీతం స్టేడియం అంతా ప్రతిధ్వనించింది ఆతర్వాత ఆకర్షణీయంగా క్రీడాకారుల ప్రదర్శన జరిగింది

80 కోట్ల డాలర్లకు పైగా వ్యయంతో నిర్మించిన స్టేడియం 70 వేలమంది ప్రేక్షకులతో కిటకిటలాడి పోయింది కొందరు "మాకు టిక్కెట్లు కావాలి" అని ప్రాధేయపడేకొద్దులు దరించి వయసు విదుచుండి పోయారు.

అయిదు ఖండాలకు గుర్తుగా ఒకదానితో ఒకటి కలిపివున్న అయిదు రింగుల ఒలింపిక్ పతాకాన్ని క్రీడాస్థలికి దక్షిణంగా పొడిగాటి స్థంభం పై ఎగురవేశారు

ఒలింపిక్ జ్యోతి ఇద్దరు క్రీడాకారులు క్రీడాస్థలికి తీసుకువచ్చి స్థంభం మధ్యలో వెలిగించారు ఈ జ్యోతి గ్రీస్‌లోని ప్రాచీనమైన ఒలింపియా నుంచి ఇక్కడకు తెచ్చారు

ప్రారంభోత్సవం అనంతరం మ్యూనిచ్ మేయర్ జార్జి క్రానిచ్గార్ ఒలింపిక్ పతాకాన్ని లార్డ్ కిల్లనీకు అందజేయగా ఆయన ఆ పతాకాన్ని మాంట్రియల్ మేయర్ జీన్ డ్రాపీకి ఇచ్చారు.

22 దేశాల బహిష్కరణ

వేటి ప్రారంభోత్సవాన్ని 22 దేశాలు బహిష్కరించాయి. వాటిలో తైవాన్ కూడా వుంది చైనా రిపబ్లికు పేరును ఉపయోగించుకోవడానికి అనుమతి నిరాకరించిన కారణంగా తైవాన్ పోటీల నుంచి ఉపసంహరించుకుంది.

మిగిలిన దేశాలు దక్షిణాఫ్రికాతో క్రీడా సంబంధాలు గల న్యూజిలాండ్ పోటీలలో పాల్గొంటున్నందుకు నిరసనగా పోటీలను బహిష్కరించాయి.

పరితంగా 600 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొనే అవకాశం కోల్పోయారు

ఆసియా దేశాల జట్లు

ప్రారంభోత్సవాలలో ఆసియా దేశాల జట్లు ప్రత్యేక ఆకర్షణగా కనిపించాయి.

38 మంది సభ్యుల భారత జట్టు సభ్యులు నీలంరంగు కోట్, నారింజ రంగుగల టర్బన్ ధరించి హుందాగా కనిపించారు జపాన్ జట్టులో 243 మంది, మలేసియా జట్టులో 46, పాకిస్తాన్ జట్టులో 48మంది సభ్యులు.

పోటీలలో పాల్గొంటున్న దేశాలలో ఇద్దరు క్రీడాకారులుగల ఫిజీది చిన్నజట్టు కాగా, 542 మంది స్త్రీ పురుషులతో సోవియెట్ యూనియన్ పెద్ద జట్టును తీసుకువచ్చింది.

బహిష్కరించిన దేశాలపై చర్యల ప్రతిపాదన

పోటీలు సజావుగా ఉపసంహరించుకున్న దేశాలపై తర్వాత తీసుకునే విషయాన్ని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ జూలైలో వ్రాగ్‌లో జరిగే సమావేశంలో చర్చిస్తారు

బ్రెజ్నెవ్ సందేశం

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటికి సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి ఒక సందేశం పంపుతూ, మాంట్రియల్‌లో క్రీడాకారులంతా ఒకచోట కలుసుకొనడం వలన పరస్పర అవగాహనతో శాంతి వాతావరణంలో వివిధ దేశాల క్రీడాకారులందరికీ అభినందనలు తెలుపుతూ సందేశం పంపారు

వర్క్‌షైర్ జట్టుచే వికెట్ నష్టానికి 35 పరుగులు

ఎడ్జ్‌బాస్టన్ (ఇంగ్లండ్) జులై 18— నెస్టింగ్‌షైర్‌తో జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ పోటీలో విన్న మొదటి రోజు ఆట ఆలస్యమై వర్క్‌షైర్ జట్టు వికెట్ నష్టానికి 35 పరుగులు చేసింది

అంతకుముందు నెస్టింగ్‌షైర్ జట్టు 356 పరుగులు చేసింది.

అస్సాంలో మరికొన్ని ప్రాంతాల జలమయం

గౌహతి, జులై 18— అస్సాంలోని కచార్ శివసాగర్, లఖింపూర్ జిల్లాలలో వరదల పరిస్థితి నేడు మరింత విషమించింది గత 48 గంటల కాలంలో కురిసిన కుంభవృష్టివల్ల ఈ జిల్లాలలో వరదలు విపరీతంగా పొంగి వరద నీరు మరికొన్ని కొత్త ప్రాంతాలలోకి నిండి భూములలోకి ప్రవేశించింది.

బరాక్ నది, దాని ఉపనదులు బాగాపొంగి ప్రవహిస్తున్నట్లు అధికార వర్గమహనం వల్ల తెలుస్తుంది వరదల వల్ల బాగా దెబ్బతిన్న కచార్ జిల్లాలో వరదలన్ని ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి

బ్రహ్మపుత్ర దాని ఉపనదులు కూడ అనేక ప్రాంతాలలో ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నట్లు తెలుస్తున్నది.

కచార్ జిల్లాలోని శివసాగర్ లఖింపూర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోని రోడ్డు సంబంధాలు కలిపి వేశారు

అధికారులకు ప్రవీణ్ చెందిన కథనంగా నేషనల్ పార్కు తిరిగి వరదలలో చిక్కుకున్నది పార్కులోని అంతర్భాగం కొన్ని జలమయమయిన ప్రాంతాల నుంచి పార్కులోని మెట్ట ప్రాంతాలకు చేరుకున్నాయి మరికొన్ని జంతువులు పార్కుకు దిగ్గరలోనే వున్న మికిర్ హిల్స్‌కు వలస పోయి తెలుస్తున్నది.

ప్రపంచ వ్యాపార సంస్థ నిర్ణయం

రోమ్ జులై 18— క్షేత్ర కార్యక్రమాలకు తక్కువ బడ్జెట్ నుంచి 11 శాతం నిధులను వెచ్చించాలని అభివృద్ధి సమితి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ మండలి ప్రత్యేక సమావేశం నిర్ణయించింది

సంస్థ డైరెక్టర్ జనరల్ ఎడ్వర్డ్ సౌమ ప్రతిపాదించిన సంస్కరణ కార్యక్రమాన్ని ఆమోదించిన తర్వాత మండలి సమావేశాలు ముగిశాయి

ఈ కార్యక్రమం ప్రకారం ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ మొట్టమొదటి సారిగా క్షేత్ర కార్యక్రమాలకు తన బడ్జెట్‌లో కొంత మేరకు నిధులను తేలాయి. పెరగబోతుంది

1976-77 సంవత్సరంలో ఈ కార్యక్రమాలకు 1 85 కోట్ల డాలర్లు కేటాయించారు క్షేత్రకార్య క్రమాల ఎతికాలు స్వల్పకాలికంగా వుంటాయి ఏడాదికి మించి గడువుండని ఈ కార్యక్రమాలలో ఒప్పందాలకు 2 60 లక్షల డాలర్లు కేటాయించారు.

వర్ధమానదేశాల ఆహారం కొరత తీవ్రమయ్యే ప్రమాదం

లండన్, జులై 18 — ప్రస్తుతపు ఉత్పత్తి పద్ధతులే కొనసాగితే పశ్చిమ దేశాలలో ఆహారం కొరత భవిష్యత్తులో మరింత తీవ్రంగా పరిణమించగలదని ఆర్థిక సహకార అభివృద్ధిసంస్థ అధికారి ఒకరు హెచ్చరిక చేశారు

అయితే అభివృద్ధిచెందుతున్న పెక్కు వర్ధమాన దేశాలు తమప్రణాళికలలో వ్యవసాయానికి ఆహారోత్పత్తికి ప్రాధాన్యం యిస్తున్నాయని ఆ అధికారి అన్నారు.

వస్త్రపై ప్రభుత్వ విధానాలు, వ్యవసాయోత్పత్తులకు లాభసాటి రాలు అదనపు వ్యవసాయ పద్ధతులవల్ల వ్యవసాయోత్పత్తులను పెంచడం సాధ్యం కాగలదని అధికారి అన్నారు

అయితే ఈలోగా వర్ధమాన దేశాలకు ఆహారం సహాయం చేయడం అవసరమని అధికారి అన్నారు

కష్ట నివారణకు పరిస్థితులకు గురిఅయిన దేశాలకు తక్షణ సహాయానికి అందుబాటులో వుండే 5 లక్షల టన్నుల ఆహార నిల్వలతో ప్రపంచ ఆహారసంస్థ విజ్ఞప్తిచేయగా స్వీకరించిన 40 వేల టన్నులు. నార్వే 10 వేల టన్నుల మేరకు విరాళాలు ప్రకటించాయని ఆ అధికారి అన్నారు.

ద్రోణాచలంలో బైపాస్ రోడ్డు నిర్మాణం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్ జులై 18— కర్నూలు జిల్లా ద్రోణాచలం పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మించడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని ఎత్తిపోతల పథకాల శాఖ మంత్రి శ్రీ చవ మోలు వెంకటరావు విన్న కానవ సభలో తెలియచేశారు

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎం శేషన్న వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, పరికంలో కొన్ని మార్పులు చేయడానికి కేంద్రం నిర్ణయించింది కనుక ఈ పని ఆలస్యమైనదని అయన శ్రీ ఎస్ వరాయణరెడ్డి శ్రీ కె జనన్న, శ్రీ ఎం యెల్లన్న అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

పనికానికి అంతరాలు సిద్ధమవుతున్నాయని అని అన్నిటి తరువాత ఒప్పందాన్ని చేపట్టడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

ముద్రాసులో తెలుగు సారస్వత సమావేశం

మద్రాసు జులై 18— మైలాపూర్‌లోని శేషరి హైస్కూల్‌లో ఇటీవల తెలుగు పారిశ్వత సమావేశం ప్రధానోపాధ్యాయుని శ్రీమతి వె కామేశ్వరి అధ్యక్షతన జరిగింది విద్వాన్ వరదాచార్యులు వేద పఠనంతో పనా కార క్రమం ప్రారంభమైనది.

విద్వాన్. ఎస్ పాయి ప్రసాద్ ముఖ్యఅతిథి శ్రీ పద్మనాభి సిద్ధయ్య కవిని పరిచయం చేశారు పనిలో విద్వాన్ వీరాధారి శ్రీమతి జి కృష్ణాబాయి ప్రభృతులు ప్రసంగించారు

శ్రీ సిద్ధయ్య కవికి విద్యార్థి బృందం తరపున 11 రూపాయలు ఉపాధ్యాయుల తరపున దుశ్శాలువా బహూకరించారు. శ్రీ సిద్ధయ్య కవి సమాధానం చెప్పిన తర్వాత శ్రీ వరదాచార్యులు వందన సమర్పణ చేశారు

ఆకాశవాణి

మంగళవారం జులై 20
విజయవాడ

ఉ॥ 7-30 లయవిన్యాసం 8 మంగళ రత్నం: దోమ 7-35 చిత్రమంజరి 8-30 టి సిహెచ్ కృష్ణమాచార్యులు: పయోనిధి. మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 1-00 చిత్రతరంగిణి సా॥ 8-00 వా॥ కం. 10-00 రాగం తానం పల్లవి

హైదరాబాద్-ఎ

ఉ॥ 7-30 చిత్రసీమ. 8-30 జయలక్ష్మి బాలసుబ్రహ్మణ్యం: గానం. మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు. 1-00 చిత్రసీమ 2-10 ఉన్నత పాఠశాలలకు సా॥ 5-45 సంగీత సుధ: ద్వారం వెంకటస్వామి నాయుడు: పయోనిధి 8-00 వా॥ కం (ముద్రాసు కేంద్ర సమర్పణ). 8-45 వివాహ పయోనిధి- పాలిక ఎరిణా మాలు: తన్ని. 10-00 రాగం తానం పల్లవి.

హైదరాబాద్-బి

ఉ॥ 9-05 ఎస్. ఎస్. బాలముకుంద: గానం రా॥ 8-05 హిందీ ప్రసంగం. 8-15 Radio News Reel.

యువవాణి: ఉ॥ 7-00 కర్ణాటక సంగీతం బి సీతాలక్ష్మి: గానం, 7-50 రేడియో కథాకాలం.

విశాఖపట్టణం

ఉ॥ 7-30 సుప్రభాతం మ॥12-05 మధుసూదన్ 1-00 మణి కృష్ణస్వామి: గానం, సా॥ 8-00 నాటకం

కడప

ఉ॥ 7-30 కర్ణాటక సంగీతం. 8 30 చిత్రమంజరి. మ॥ 12 05 చిత్రలహరి, 1.00 కర్ణాటక సంగీతం, సా॥ 5-45 చిత్రమాల.

మద్రాసు-ఎ

ఉ॥ 8-20 జి శ్రీనివాసన్ ఎస్. కోమలల్లి: పయోనిధి యువకం, మ॥ 2-35 దుక్కిణి బాబూరావు గానం. సా॥ 5-10 ఆర్ శకుంతల: గానం.

మద్రాసు-బి

ఉ॥ 7-25 దుక్కిణి బాబూరావు: గానం. మ॥ 1-05 పాశ్చాత్య సంగీతం.

కనకదుర్గా టాకీస్
విజయవాడ
బుధవారం 11-30 గంటల ఆట
రజనీగంధ
రోజూ 3 ఆటలు
దత్తపుత్రుడు

కావలెను

మా డెవలప్‌మెంట్ ఆఫీసులలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతి యువకులు ఏజంట్లుగా జీతము మరియు కమిషనుపై కావలెను. వివరములకు వ్రాయండి. మా డెవలప్‌మెంటు ఆఫీసులు-సామర్లకోట, గొల్లప్రోలు, భీమవరం, రాజమండ్రి, తెనాలి, విజయవాడ, ఖమ్మం.

గౌతమీ సేవింగ్స్ అండ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
డోరు నెం. 22-1 63, గాంధీచౌక్, తెనాలి-522 201

చాలా తేలిక — ఎంట్రీ ఫీజు లేదు

అపూర్వమైన పాప్యులారిటీ పోటీ

సహాయము కొరకు 42 మొత్తముగల పనూనా

3	18	15	6
13	8	9	12
10	11	14	7
16	5	4	17

ప్రథమ బహుమతి: 1 టెలివిజన్ సెట్, 2వ బహుమతి (1) పేపరికార్డరు లేక రేడియోగ్రామ్. 3వ కన్సోలేషన్ బహుమతి: 250 లేక అంతకు 3 బ్యాండ్ ఆర్కెస్ట్రా నేషనల్ హెచ్.పి బ్రాన్సిస్టరు సెట్ రు 265/- లో సగం ధర

ప్రమోటర్ల తీర్మానము బాయమైనది.

ఎంట్రీ ఫీజు లేదు : పాపా కాగితముపై ప్రైమారిలో 16 భాగీదారులు తయారుచేయుండి 5 (అయిదు) నుంచి 20 (ఇరవై) వరకు గల అంకెలను రాయవుగా అడ్డముగా, అయిమూలగా ఎటు కూడినా మొత్తం 60 (యాభై) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడి పూరించండి బహుమతి గెలుపొందినవారు పోస్టేజి ప్యాకింగ్ మరియు ఇతర ఖర్చులను చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేదా ఇంగ్లీషులో ఎంపాలి. పరికముల కొరకు 45 పైసల స్టాంపులు పంపండి ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి లావాదేవీలు రిట్లు కోర్టులలో వే

ఆఖరి క్లోజింగ్ తేదీ : 31-7-76

NEW YORK TRADERS (A-31) Maujpur, Delhi-110153

సవరణ నోటీసు నెం. 1 టు చిట్ టెండరు నోటీసు నెం. 5/76-77 తే. 18-5-76

ఈ ఆఫీసు చిట్ టెండరు నోటీసు నెం 5/76-77 తే 18-5-76 ప్రకారముగా టెండరు తీసుకొనుటకు నిర్ణయించిన తేదీ ఈ క్రింద కనపరచిన వనికిగాను పొడిగించబడినది మరియు టెండరు షెడ్యూల్సుకు దరఖాస్తులు గడువు. వాంతోపాటు టెండరు షెడ్యూలు ఇచ్చుటకు నిర్ణయించిన తేదీలు ఈ దిగువ కనపరచిన విధముగా మార్చబడినవి ఈ దిగువ కనపరచిన ఎనులుగాక మిగిలిన ఎనులకు టెండరు యథా విధముగా తీసుకొనబడును. ఈ దిగువ కనపరచిన మార్పులు మిగిలిన ఎనులకు ఎంత మాత్రము అనువర్తించవు.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు తీసుకొనుటకు నిర్ణయించిన తేది	టెండరు షెడ్యూల్సు దరఖాస్తులు పెట్టుకొను తేది	టెండరు షెడ్యూల్సు ఇచ్చుటకు నిర్ణయించిన గడువు
1.	కాళీ-కర్నూలు మార్గ 14-8-76 తేదీకి రోడ్డులో మైలు 42/0 నుండి 52/0 (6 మీ 277/0 మంచి 293/0) వరకు ఇరువైపుల బలపరచుట కుండ వెడల్పుచేయుట	4-8-76	9-8-76 నుంచి 11-8-76 వరకు	

పై తెలిపిన రీతిగా ఈ ఆఫీసు టెండరు నోటీసు నెం 6/76-77 తే. 18-5-76 సవరించబడినది మిగిలిన నిబంధనలు ఏ మాత్రము పై తెలిపిన ఎనికి బాధ మారవు.

సం॥ సయ్యద్ భాషామెహిద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు
ఆర్ అండ్ బి. కమ్యూనిటీ.

1181/Advt/76/13-7-76

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు
అల్లుడొచ్చాడు
దర్శకత్వం: బి.విఠలాచార్య కె.ప్రభాకర్ రెడ్డి

ప్రిన్స్ షోరూమ్‌లో బట్టలను కొంటే మీ డబ్బుకి నిజంగా విలువ లభిస్తుంది అందుకు కారణం? ప్రత్యేకముగా బట్టలను ఎన్నిక చేసి తెస్తాము. అందులో మీకు కావలసిన నాణ్యత నందకరమైన రంగులలో, సరి కొత్త డిజైన్లలో

"మా జంట్సు షోరూమ్‌లో"
★ తెరి ఊలు సూటింగులు
★ సఫారీ సూటింగులు
వేడే ఎన్నుకొనండి.

ప్రిన్స్ షో రూమ్
పీపుల్స్ రోడ్ విజయవాడ-520002.
ఫోన్: 7/801.

జులై 22 విడుదల! గౌరవధర
ఉదయం ఆటతో...

హీరోగారూ- మిమ్మల్ని చూసి అందరూ, పారిపోతున్నా రేమిటి సార్?
నేనంటే ఊరంతా గజగజలాడిపోతున్నారు.

నటరత్న, పద్మశ్రీ
యన్.టి.రామారావు సమర్పించు
రవిచిత్ర ఫిలిమ్సు
నేరం నాదికాదు ఆకలిది
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం పై.వి.రావ్ * నిర్మాత యస్.డి.లాల్
NAVRANG

Printed and Published by K I N Prasad at Andhra Printers Ltd Vijayawada 10 Editor : Narla Venkateswara Rao. Resident Editor . Nandury Ramamohana Rao